TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 78 ISSUE NO : 78 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | గురువారం, ఆగష్టు 21 2025 Thursday,August,21,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-

విలేకరులు కావలెను

నమస్తే భారత్

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

**సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు**

**విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన**




## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

**- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు**



న్యూఢిల్లీ, ఆగస్టు 20: ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, మిగతా2లో...



## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

**50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల**

హైదరాబాద్,ఆగస్ట్20: రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన మిగతా2లో...

## హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

**హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు**

**అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల**

**మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం**

**మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం**

**ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్**



హైదరాబాద్,ఆగస్ట్20: గూగుల్ లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్దపదవుల్లో ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని అన్నారు. గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని, రాజీవ్ గాంధీ వల్లే ఇండియాలో ఐటి రంగం అభివృద్ధి చెందిందని తెలియజేశారు. మిగతా2లో...

## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

**త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం**

**మంత్రి పొంగులేటి వెల్లడి**




## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

**- లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి**



న్యూఢిల్లీ,ఆగస్టు 20: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీ లు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు-కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు మిగతా2లో...



## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

హైదరాబాద్,ఆగస్టు 20:మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

**ఎరువుల కోసం మళ్లీ క్యూల కట్టారు**

**కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు**

**ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి**

**కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్,ఆగస్టు 20: పోలీసు లను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్ లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు మిగతా2లో...



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

**గట్టిగా చెంపదెబ్బ కొట్టి.. జుట్టు పీకేశాడు**

న్యూఢిల్లీ,ఆగస్టు 20: ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై ఇవాళ దాడి జరిగింది. సీఎం నివాసంలో జన్ సున్వాయి కార్యక్రమం సమయంలో ఆ అటాక్ జరిగింది. మిగతా2లో...

## దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సిఎం రేవంత్



**రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ,ఆగస్టు 20:ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అనతి కాలంలోనే దేశ రాజకీయాల్లోకి దూసుకెళు తున్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ సైతం ఒక దశలో శభాష్ అంటూ సిఎం రేవంత్‌ను ప్రశంసించారు. మొన్నటి వరకూ బిసి రిజర్వేషన్ల బిల్లు, తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి పదవికి 'ఇండి' కూటమి అభ్యర్థి

మిగతా2లో...

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

**ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ**

**సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు**




హైదరాబాద్,ఆగస్టు 20: హైదరా బాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగు చూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు-అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి మిగతా2లో...

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

## సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

## విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన



**న్యూఢిల్లీ,ఆగస్టు 20:** జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ పక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం – బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ– ఏర్పాటు–కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ.కోట్లాది జరిమాన విధిస్తారు.

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

(మొదటి పేజీ తరువాయి)

తన సమస్యను చెప్పుకునేందుకు వచ్చిన ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై అకస్మాత్తుగా దాడి చేశాడు. ఆ వ్యక్తి 30 ఏళ్ల ఉంటాడని బీజేపీ నేతలు చెబుతున్నారు. సీఎంపై దాడి చేసిన వ్యక్తిని.. అక్కడ ఉన్న సీఎం సిబ్బంది తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. పబ్లిక్ మీటింగ్‌లో సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వ్యక్తి ఎందుకు దాడికి పాల్పడ్డారన్న కోణంలో విచారణ నిర్వహిస్తున్నారు. గట్టిగా రెండు సార్లు ఆమె చెంపపై కొట్టినట్లు తెలుస్తోంది. జుట్టు పట్టుకుని మరీ బాదినట్లు చెబుతున్నారు. జుట్టు పట్టి పీకడంతో.. తలకు గాయాలైనట్లు తెలుస్తోంది.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు 20:** సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది..



సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న సిఎం రేవంత్: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

కావడం గమనార్హం. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పాన్ని చూసి రాహుల్ ముగ్ధుడయ్యారు. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపించడమే కాకుండా ఆ తర్వాత మంత్రివర్గం ముసాయిదా ఆర్డినెన్స్‌ను గవర్నర్ ద్వారా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు పంపించడం జరిగింది. అంతేకాకుండా బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం, దీనికి ప్రత్యేక రైలు ద్వారా కార్యకర్తలను తీసుకుని రావడం పట్ల కూడా అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది. ఇదిలాఉండగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలోనూ రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిసింది. ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళినప్పుడు న్యాయకోవిధుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెడితే బాగుంటుందని అధిష్టానం దృష్టికి తెచ్చినట్లు సమాచారం. పొరుగు రాష్ట్రమైన తమిళనాడు నుంచి రాధాకృష్ణన్ ఎన్డీయే అభ్యర్థిగా ఉంటే తెలంగాణ నుంచి 'ఇండి' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పోటీకి పెట్టాలని సూచించారట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన అభ్యర్థి పట్ల పార్టీ అధిష్టానం సానుకూలంగా స్పందించింది. దీంతో ముఖ్యమంత్రి సోమవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్ళి చర్చలు జరిపారు. ఈ మేరకు మంగళవారం జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళడం జరిగింది. ఈ నెల 21న (గురువారం) జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. **ఆంధ్రకూ ఆదర్శం..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మరి కొన్ని పథకాలూ ఇతర రాష్ట్రాలకూ ఆదర్శనంగా నిలుస్తున్నాయి. ఉదాహరణకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో, స్వాతంత్ర్య దినోత్సవం రోజు నుంచి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమూ ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రైతు భరోసా వంటి పథకాలనూ ఇతర రాష్ట్రాలూ పరిశీలిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవ పట్ల కాంగ్రెస్ అధిష్టానం సంతోషంగా ఉందని తెలిసింది.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి పేజీ తరువాయి)

మన ఐటి నిపుణులు పనిచేయడం ఆపేస్తే అమెరికా స్తంభించిపోతుందని, హైదరాబాద్ ను విశ్వనగరంగా నిర్మించుకోవాలని అన్నారు. హైటెక్ సిటి కట్టినప్పుడు అవహేళన చేశారని, హైదరాబాద్ దాహార్తి కోసం కృష్ణానదీ నుంచి నీటిని తరలించారని గత ప్రభుత్వాన్ని విమర్శించారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీపడుతోందని కొనియాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చామని, రాబోయే పదేళ్లలో బిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారని మూసీ నది మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ 2047 తో అభివృద్ధి చేసుకుందామని, మూసీ పరివాహక ప్రాంతంలో నైట్ ఎకానమీ రావాలని ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని అధికారులకు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు అని అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తోందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని, మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటి నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని మండిపడ్డారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, హైదరాబాద్ పాతబస్తీ.. ఓల్డ్ సిటి కాదని.. ఒరిజనల్ సిటి అని ప్రశంసించారు. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని హామి ఇచ్చారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామని, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామని చెప్పారు. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామని, నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువేనని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు–ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరకక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

# హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

(మొదటి పేజీ తరువాయి)

సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ –టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఏవి సొల్యూషన్స్‌కి అనుబంధంగా దాదాపు 10 షెల్ కంపెనీలు ఏర్పాటు– చేసినట్లు– దర్యాప్తులో తేలింది. ఈ కంపెనీల ద్వారా దేశంలో సేకరించిన నిధులను విదేశాలకు తరలించినట్లు– అధికారులు గుర్తించారు.

# ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేట,ఆగష్టు20:** కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు–ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు–కున్నారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 78

Thursday,august,21,2025

గురువారం,
ఆగష్టు 21, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# సీఎంపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి..!

**సీఎంపై దాడి వెనుక కుట్రను వెంటనే బయటపెట్టాలి!**
**బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్..**



**సమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 20:**ఢిల్లీ ముఖ్య మంత్రి రేఖా గుప్తా గారిపై జరిగిన దాడి సంఘటనను బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తీవ్రంగా ఖండి స్తున్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ముఖ్య మంత్రి వంటి ప్రజా ప్రతినిధిపై ఇలాంటి ఘోరమైన దాడులు జరగడం అత్యంత విచారకరం ప్రజాస్వామ్యం లో విభేదాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవా లి కాని అఘాయిత్యా లకు పాల్పడటం తగదు. ముఖ్యమంత్రిపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే ఇలాంటి చర్యలు అంగీకారయోగ్యం కావు.దాడి వెనుక ఉన్న అసలు కారణాలు తక్షణమే వెలుగులోకి తేవాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని మరియు పోలీసు విభాగాన్ని డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉంటాం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి




**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి.అభిమానుల మధ్య ఘనంగా పేట ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.వెనుకబడిన ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని మా తాత స్వర్గీయ చిట్టెం.నర్సిరెడ్డి,మా తండ్రి స్వర్గీయ. చిట్టెం. వెంకటేశ్వర్ రెడ్డిల ఆశయ సాధనలో మా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి మరియు మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి లు అన్నారు. బుధవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అభినందన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల,మధ్య జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ప్రభుత్వ అధికారులు, వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు శాలువా పూలమాలతో సన్మానించే శుభాకాంక్షలు తెలిపారు. మరికల్ మండల నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక గజమాలతో ఎమ్మెల్యే ను సన్మానించారు. అదేవిధంగా జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.30 మంది యువజన కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు.హిందూ,ముస్లిం మరియు క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఓ ఆశయం కోసం మా మేనమామ కుంభం శివకుమార్ రెడ్డి 20 ఏళ్లుగా చేసిన కష్టానికి మీరందరూ తోడుగా నిలబడినందుకు నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను అన్నారు. ప్రజలు పదేళ్లు అధికారమిస్తే అభివృద్ధి చేయకుండా నేడు ప్రతిపక్షంలో ఉన్న కొందరు నాయకులు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఎవ్వరు ఏం మాట్లాడినా వాటిని పట్టించుకోనన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేసుకుంటూ పోతానన్నారు. గత 10 ఏళ్లలో ఏ ప్రభుత్వం ఇవ్వని సంక్షేమం పథకాలు,కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లోనే అమలు చేసి అర్హులకు అందజేస్తున్నామన్నారు. 10 ఏళ్ళ అధికారమిస్తే చేయలేని పనిని ఈ 18 నెలల కాలంలో ఈ ప్రాంతానికి సాగునీరు ప్రాజెక్టు సాధించుకున్నామన్నారు. త్వరలో ఈ ప్రాంతానికి సాగునీరు అందించే ప్రజల స్వప్నం సహకారం చేస్తామన్నారు. విద్యా వైద్యం ప్రజలకు అందాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, రాబోయే మూడేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన పిల్లలు అమ్ముకుంటూ ఆకలి చావులతో వలసలతో బీడువారిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఆనాడు పనిచేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి మరియు తన బావ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డిల ఆశయ సాధన కోసం 20 ఏళ్లుగా నా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ జిల్లా ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. గతంలో ముఖాలు చూసి సంక్షేమ పథకాలు ఇచ్చారని,ఈరోజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో పేదలకు, అర్హులైన బడుగు బలహీన వర్గాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు, పేట కొడంగల్ ఎత్తిపోతల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతన్నలకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానన్నారు. వారి న్యాయమైన డిమాండును గౌరవించి వారికి నష్టపరిహారం పెంచే విధంగా ఈ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహతో నేరుగా రైతులతోనే చర్చించడం జరిగిందని తప్పకుండా ప్రభుత్వం నష్టపరిహారాన్ని పెంచుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ సరాఫ్.నాగరాజ్,సుధాకర్, సీనియర్ నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి, గందే.చంద్రకాంత్,హరి నారాయణ భట్టాడ్,బోయ శరణప్ప,వివిధ మండలాల అధ్యక్షులు కావాలి నరహరి ముదిరాజ్, వీరన్న, సూర్య మోహన్ రెడ్డి, రవీందర్, విద్యాసాగర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు పుట్టి ఇదప్ప,కే.నరసింహారెడ్డి, వెంకట్రామారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ కాంత్ కుమార్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, యూసఫ్ తాజ్, అంజిరెడ్డి,

# ఢిల్లీ సీఎంపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి..!

**సీఎం పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి..**
**తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్జి విజయ్ కుమార్**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 20:**దేశ రాజధాని ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై దాడిని తెలంగాణ రాష్ట్రం బిసి కార్యదర్శి.జి విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ముఖ్యమంత్రి వంటి ప్రజా ప్రతినిధిపై ఇలాంటి ఘోరమైన దాడులు జరగడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి కాని అఘాయిత్యాలకు పాల్పడటం తగదు. ముఖ్యమంత్రిపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే. ఇలాంటి చర్యలు అంగీకారయోగ్యం కావు. దాడి వెనుక ఉన్న అసలు కారణాలు తక్షణమే వెలుగులోకి తేవాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు విభాగాన్ని డిమాండ్ చేశారు.

# శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం అని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు










**తేదీ, ఆగస్టు, 20, 2025- (నమస్తే భారత్ ప్రతినిధి ):** మంగళవారం నిర్మల్: పట్టణంలోనే ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు. మాట్లాడుతూ, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, రక్తహీనత, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు.ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎమ్ అండ్‌హెచ్‌ఓ డా.రాజేందర్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బాగులవాడ నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో బీసీలు ఏకం కావాలని రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా పోటీ చేయాలని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షులు అప్క గజేందర్ యాదవ్ కోరారు







**తేదీ, 20, / 08 / 2025(నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్ జిల్లా కేంద్రంలో NTR గ్రౌండ్ లో త్వరలోనే 136బీసీల సింహ గర్జన నవంబర్ నెలలో పెట్టాలని రాజేందర్ హ్యాట్రిక్ కౌన్సిలర్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కోసం బీసీల బీసీ సింహ గర్జన పెట్టాలని నిర్ణయించుకున్నాం అని అన్నారు, రాజేందర్ హ్యాట్రిక్ కౌన్సిలర్ అన్నారు ఆల్ ఇండియా నవ సంఘర్షణ సమితి చైర్మన్ సినిమా హీరో నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ తో చర్చలు జరిపినారు త్వరలోనే నిర్మల్ జిల్లా లో NTR గ్రౌండ్ లో సింహగర్జన పెట్టాలని నిర్ణయం తీసుకుంటామని రాజేందర్, హ్యాట్రిక్ కౌన్సిలర్ తెలిపారు అప్క గజేందర్ యాదవ్ అనునిత్యం సామాజిక న్యాయం గురించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం, ఇండియా కూటమి పెద్దలు ఇప్పుడు జరుగుతున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఒక బీసీ బిడ్డను ప్రతిపాదించలేదు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బీసీల ఆత్మగౌరవ పోరాట ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఈ సందర్భంలోనైనా కనీసం వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేస్తారని యావత్ వెనుకబడిన తరగతుల సమాజం ఎదురుచూసింది. కానీ ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసింద్రు. ఈ ఎంపిక వెనుకబడిన తరగతుల సమూహాన్ని తీవ్ర నిరాశకు గురిచేసింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి, కి పైన మాకు ఎలాంటి వ్యతిరేకత లేదు కానీ సామాజిక న్యాయం పాటించలేదు అని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షులు అప్క గజేందర్ యాదవ్, ఆవేదన వ్యక్తం చేశారు ..తెలంగాణ బీసీ సమాజం. తెలంగాణ నుండి గవర్నర్లుగా బాధ్యతలు నిర్వహించిన బీసీ కులాలకు చెందిన వారు అనేకమంది ఉన్నారు వారిలో ఎవరికైనా అవకాశం కల్పించవలసి ఉండేది.గతంలో ముఖ్యమంత్రి బండారు దత్తాత్రేయ గారిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు కానీ వాస్తవం మరోలా ఉంది. ఒకవేళ ఇండియా కూటమి లోని కాంగ్రెస్ పార్టీ న్యాయ కోవిదులను రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయాలనుకుంటే తెలంగాణ రాష్ట్రానికి చెందిన జస్టిస్ వంగాల ఈశ్వరయ్య గౌడ్ అన్ని రకాలుగా ఉపరాష్ట్రపతి అభ్యర్థికి అర్హతలు కలిగి ఉన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ గా పని చేశారు అంతేకాకుండా నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ (ఎన్ సి బి సి) చైర్మన్గా కూడా పనిచేశారు. జస్టిస్ వంగాల ఈశ్వరయ్య గౌడ్ తన జీవితకాలంలో అత్యంత నీతి నిజాయితీతో నిబద్ధతతో పని చేశారు. అన్ని రకాలుగా ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ ఒంగాల ఈశ్వరయ్య గౌడ్ కు అన్ని రకాలుగా అర్హతలు ఉన్నాయి. కాంగ్రెస్ అధిష్టానానికి సామాజిక న్యాయం ఒక నేతి బీరకాయ చందముగా కనిపిస్తుంది తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షులు అప్క గజేందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు అనుకోవడంలో ఎలాంటి సందేహం లేదు. కేవలం మాటలలో మాత్రమే సామాజిక న్యాయం చేస్తామని వెనుకబడిన తరగతులకు వారి జనాభా దామాషా ప్రకారం పదవులు కేటాయిస్తామని ఆర్థిక వనరును కూడా వారి అభివృద్ధికి ఖర్చు చేస్తామని పదేపదే మాట్లాడే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆచరణలో మాత్రం తమదైన ఆధిపత్య పోకడను ప్రదర్శిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారాన్ని చేపట్టిన తర్వాత ఆ అంశం పైన చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. గతంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కనీసం రెండు సీట్లు బీసీలకు కేటాయిస్తామని డిక్లరేషన్లు చేసింది. ఆచరణలో మాత్రం ఇచ్చిన హామీలు ఏవి కూడా నిలబెట్టుకోలేదు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వివిధ కార్పొరేషన్లకు 60 కి పైగా చైర్మన్ లను నియమించింది అందులో 90 శాతం ఆధిపత్య కులాలకు అందులోనూ అత్యధికంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించింది. బీసీ కులాలకు సంబంధించిన 9 కార్పొరేషన్ల తో పాటు మరో ముగ్గురికి మాత్రమే కార్పొరేషన్ పదవులు ఇచ్చింది. జాతీయ అత్యున్నత పదవులలో ఒకటైన ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బిసి సామాజిక వర్గానికి చెందిన జస్టిస్ వంగాల ఈశ్వరయ్య గౌడ్ ను ప్రతి పాదిస్తే తెలంగాణలో అత్యంత చైతన్యవంతమైన బీసీ కులాల్లో ఒకటైన అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన కులాలలో ఒకటి గౌడ సామాజిక వర్గానికి మొట్టమొదటి ఉపరాష్ట్రపతి గౌరవం దక్కేది. కానీ కాంగ్రెస్ పార్టీ తన జన్యుపరమైన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ మీదికి మాత్రం సామాజిక న్యాయ సూత్రాలను వల్లే వేస్తుందని బలంగా విశ్వసిస్తున్నాం అని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షులు అప్క గజేందర్ యాదవ్ బిసి విలేకరుల సమావేశంలో తెలియజేశారు...ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సంఘర్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ వంకర్ గంగారం, Retd కండక్టర్ మరియు నిర్మల్ జిల్లా నవ సంఘర్షణ సంఘర్షణ సమితి అదికార ప్రతినిధి జుట్టు వెంకటరమణ, నిర్మల్ జిల్లా నవ సంఘర్షణ సమితి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మరియు నిర్మల్ జిల్లాలో యువత యువకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడూరు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.


# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరగాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






**తేదీ, ఆగస్టు, 20, 2025 (నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశం లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదా యాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ అభిలాష్ అభినవ్ , ఆదేశించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# బస్ సమయం మార్చాలని డీఎం కు వినతి




**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:**నారాయణ పేట డిపో పరిధిలోని పెద్దజట్రం – నర్వ బస్ సమయం మార్చాలని డీఎం లావణ్య కు సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా ,ప్రయాణికులు యం.నవీన్,అంజి,లక్ష్మీకాంత్, అక్షయ్ తదితరులు వినతి పత్రం సమర్పించారు. ఈ బస్ గతంలో నారాయణ పేట లో మధ్యాహ్నం 1:30 బయలు దేరి పెద్దజట్రం,నర్వ మీదుగా రాంపూర్ గేట్ వరకు పోయి సాయత్రం 6:15 కు పేట డిపోకు వచ్చేది.ఇదే బస్ ను అమరచింత వరకు పొడిగించడం వలన పేట డిపోకు వచ్చే వరకు ప్రతి రోజు సాయంత్రం 7 గంటలు అవుతుంది.కావున అమరచింత రద్దు చేసి రాంపూర్ గేట్ వరకే పంపి ఎప్పటి మాదిరిగా నారాయణ పేట డిపోలో సాయత్రం 6: 15 కు బయలు దేరేవిధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# నూతన ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభోత్సవం లో మరియు నూతన గృహప్రవేశంలో పాల్గొన్న

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**


**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 20:** బుధవారం మొగిలిగిద్ద గ్రామంలో ఎన్ శివకుమార్ నూతనంగా ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. నూతనంగా ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభిస్తున్న నవీన్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియంజేశారు అదేవిధంగా మొగలిగిద్ద గ్రామంలో బిజెపి నాయకులు సార అంజయ్య గౌడ్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ సింగ్, లస్కర్ నాయక్, లక్ష్మీకాంతరెడ్డి, కుడుముల బాలరాజ్, మొగిలి నర్సిములు తదితరులు ఉన్నారు.

# ఆగమరిస్తే అంతే సంగతి

**సోలిపూర్ 5వ వార్డులోని బైపాస్ సర్వీస్ రోడ్డు పరిస్థితి**
**ఐ సాడక్ రాయికల్,షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులు స్పందించాలని**
**సోలిపూర్ గ్రామ నివాసి సామాజిక ఉద్యమకారుడు సింగపాగ జంగయ్య కోరారు**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్20:** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ ఐదవ వార్డులో పైభాగమేమో డంపింగ్ యార్డ్ క్రింది భాగము డ్రైనేజ్ వాటర్ తో సోలుపూర్ గ్రామస్తులు అనేక కొత్త కొత్త రోగాలతో బాధపడుతూ అలాగే బైపాస్ రోడ్డుకు ఇరు వైపులా సర్వీస్ రోడ్డులు బాగాలేక బైపాస్ రోడ్డుపై వచ్చి వెళ్లే క్రమంలో సోలిపూర్ గ్రామస్తులు అనేకమంది చనిపోయిన సందర్భంలో ఎన్నో ఉన్నాయి అయినా అధికారులు గానీ షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులు కానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరం కనుక ఐ సాడక్ అధికారులు షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి బైపాస్ సర్వీస్ రోడ్డులోని పాడైపోయిన రోడ్లను బాగు చేయవలసిందిగా సోలిపూర్ గ్రామస్తులు కోరుచున్నారు.

# దోమలు నివారణకు జాగ్రత్తలు పాటించాలి:

**డాక్టర్ ఎం.నవ్య జీవన్**



**నమస్తే భారత్, పోడూరు, ఆగస్టు - 20 :** దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలని, ముందస్తు జాగ్రత్తలతోనే ప్రాణాంతక వ్యాధులు నివారించవచ్చని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం నవిజీవన్ తెలిపారు. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకుని లంకలకోడేరు, దగ్గులూరు కాలేజీ ప్రాంతంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నవ్య జీవన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో దోమల పెరగకుండా శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు మాట్లాడుతూ దోమల ద్వారా డెంగ్యూ. మలేరియా. చికెన్ గన్యా. బోధవ్యాధి. మెదడు వాపు వ్యాధి వస్తాయని వీటి భారీ పడకుండా ఇట్టి పరిసరాల్లో, ఫ్రిజ్లు. ఎయిర్ కూలర్లు. కొబ్బరి బొండాలు. టైర్లు. ప్లాస్టిక్ వస్తువులలో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని. ఎవరికైనా జ్వర లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి వైద్య సహాయం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాలహరిబాబు. పి హెచ్ ఎన్. పి ఎలిజిబెత్, ఫార్మసిస్ట్ పీవీ స్వామి. సూపర్వైజర్లు ఎస్ కె అమలేశ్వరరావు. జి ఉదయ్ చందర్. ఎస్టిఎస్ కే సత్తిబాబు. స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి. సౌజన్య. ఎల్ టి కే. వరప్రసాద్. ఎం ఎల్ హెచ్ పీ లు. ఏ ఎన్ ఎం లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సర్వీస్ పాయింట్ ప్రారంభం

**ముఖ్య అతిధులుగా అల్లం నాగేశ్వర్ రావు, సమ్మిగౌడ్ చిలువేరు**



**నమస్తే భారత్ :-కేసముద్రం** :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ భవనం పైన గల మొదటి అంతస్తులో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఆఫీస్ గణంగా ప్రారంభోత్సవం జరిగింది. దీనికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఆర్టిఏ మెంబెర్ రావుల మురళీ, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, అంబటి మహేందర్ రెడ్డి టాటా వరంగల్ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్. సీబీఏ వీరేశం ,రెడ్డి మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి చందా గోపి,బాలు నాయక్,సుధాకర్, జాఫర్, తుంపిల్ల వెంకన్న, వీరన్న, ఉపేందర్, టాటా ఎస్బిఐ , సత్యం , నగేష్ ,కొండల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ అనంతరం టాటా లైఫ్ ఇన్స్యూరెన్స్ యొక్క ప్రాముఖ్యత గురించే మేనేజర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవిత భీమా అనేది తప్పని సరిగా కల్పించాలనే సంకల్పం తో ఈ రోజు టాటా ఆఫీస్ ప్రారంభించటం చేయడం జరిగినది. అలాగే సీనియర్ లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లానర్ డాక్టర్ మోహన్ నాయక్, వనిత మాట్లాడుతూ కేసముద్రం మండల ప్రజలు, పట్టణ వాస్తవ్యులు అందరూ కూడా ఈ సర్వీసు పాయింట్ ను ఉపయోగించూకోగలరని తెలియజేశారు..

# నిజాయితీగా, నిక్కచ్చిగా వార్తలు రాసే జర్నలిస్టులు తయారు కావాలి

**-జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశంలో**
**టీయూడబ్ల్యుజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి**
**గుండ్రాది మధు గౌడ్**
**-జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే ఐజేయు**
**కట్టుబడి ఉంది**
**-త్వరలోనే నారాయణపేట జిల్లా కేంద్రంలో**
**జర్నలిస్టుల సంక్షేమం కోసం మెగా హెల్త్ క్యాంపు**
**-అతి త్వరలోనే మెగా హెల్త్ క్యాంప్,**
**జర్నలిస్ట్ శిక్షణ తరగతులు**




**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:** మారుతున్న కాలానికి అనుగుణంగా నిజాయితీగా, నిక్కచ్చిగా వార్తలు రాసే జర్నలిస్టులు తయారు కావాలనీ టీయూడబ్ల్యుజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాది మధు గౌడ్ అన్నారు. ఊట్కూరు మండల కేంద్రంలో బుధవారం టీయూడబ్ల్యాజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి అధ్యక్షతన జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిజం లో నూతన మార్పులు తేవడానికి తమ యూనియన్ నిరంతరం కృషి చేస్తూనే ఉందన్నారు. అవినీతికి అక్రమాలకు పాల్పడే జర్నలిస్టులకు తమ యూనియన్ లో సభ్యత్వం కూడా ఇవ్వబోమన్నారు. బాధ్యతగల జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇచ్చేందుకు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ కృషి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో అక్రిడేషన్ కార్డులను అర్హులకు మాత్రమే అందజేసేలా యూనియన్ ముందుండి పనిచేయాలన్నారు. నారాయణపేట జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యతో, జర్నలిస్ట్ కుటుంబాలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించేందుకు కృషిచేసిన నారాయణపేట టి యు డబ్ల్యూ జే ఐజేయు యూనియన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు ల కలం ప్రజల కొరకు పనిచేయాలని...వార్తలో వేగం కంటే విశ్వసనీయత ముఖ్యమని.. మొదటగా నిజం విలేకరులు తెలుసుకొని ఆ తర్వాత అందరికీ తెలియజేయాలని కోరారు. విలువలతో కూడిన జర్నలిజం పనిచేస్తేనే జర్నలిజానికి ఒక మార్గం శక్తిగా నిలుస్తుందన్నారు. అంతకు ముందుగా ఇటీవలనే మరణించిన జర్నలిస్ట్ వసీం ప్రతిపట్ల కార్యవర్గ సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. అలాగే పలు అంశాలపై కార్యవర్గ సమావేశంలో చర్చించి తీర్మానం చేశారు. సమావేశంలో రఘుగణప, పళ్ళ హనుమంతు, సంజీవ ప్రకాష్, రాజేష్, నాగరాజు, రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అతి త్వరలోనే మెగా హెల్త్ క్యాంప్, జర్నలిస్ట్ శిక్షణ తరగతులు నారాయణపేట జిల్లా కేంద్రంలో అతి త్వరలోనే జర్నలిస్టు కుటుంబాలకు పేరుగాంచిన మెడికవర్ కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులచే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలిపారు.

# సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలి

**-ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవాలి**
**-తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**
**షేర్ కృష్ణారెడ్డి, నరసింహ**




**నారాయణపేట్ జిల్లా / నమస్తే భారత్:** ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ డిమాండ్ చేశారు. తపస్ సభ్యత్వ,నమోదులో భాగంగా మండలంలోని కోటకొండ, జాజాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి వారు మాట్లాడుతూ సిపిఎస్ ఉత్తర్వులు ఆగస్టు 23వ తేదీన వచ్చినందున ఆ తేదీ రోజు కలెక్టర్, తహసిల్దార్లకు వినతిపత్రం సమర్పిస్తున్నట్లు, అలాగే ఆ ఉత్తర్వుల ను దహనం చేస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని, నూతన పిఆర్సి ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కో కన్వీనర్ విజయ,జిల్లా కార్యదర్శి రవికుమార్,లక్ష్మణ్, మండల గౌరవ అధ్యక్షులు శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చిన్న నర్సింలు,ప్రధానోపాధ్యాయులు భారతి,శ్రీనివాస్ మండల నాయకులు చంద్రకాంత్,సాయి కిరణ్, పవన్, సంధ్యారాణి, స్నేహలత, శ్రీనాథ్, తిరుపతిరెడ్డి, తిమ్మప్ప, శివకుమార్, రఘురామేశ్వర్‌జి

# జిల్లా రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు








**తేదీ, ఆగస్టు, 20, 2025- (నమస్తే భరత్ ప్రతినిధి):** బుధవారం నిర్మల్: జిల్లా సోన్ మండల కేంద్రంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ఎరువులు, విత్తనాల షాపును జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ అభిలాష్ అభినవ్, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ వంటి ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా, సరైన విధానంలో వ్యవసాయం సాగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఎస్పీ లు సోన్ గోదావరి పుష్కర ఘాటును పరిశీలించారు. భారీ వర్షాలతో గోదావరి నది వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ గణేష్ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పంట నష్టం జరిగితే వెంటనే సర్వే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఆదేశించారు.

ఈ పరిశీలనలో ఏఎస్పీ రాజేష్ మీనా, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ మల్లేష్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గీత కులాల బార్ నోటిఫికేషన్ విడుదల : ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్

**దరఖాస్తుకు ఈనెల 29 వరకు గడువు**
**దరఖాస్తుకు రూ. 5 లక్షలు, అదనంగా**
**ప్రాసెసింగ్ రుసుం రూ.10 వేలు**



**నమస్తే భారత్, పాలకొల్లు, ఆగస్టు 20 :** సెప్టెంబర్ 1వ తేదీ నుండి నూతన బార్ పాలసీ మూడేళ్లకుగాను పాలకొల్లు పట్టణానికి గీత కులాల రిజర్వ్ కేటగిరీ ( గౌడ )బార్ కు బుధవారం నోటిఫికేషన్ విడుదలైనట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. గత ప్రభుత్వంలో బార్లు పొందిన యాజమాన్యాల కాలపరిమితి ఆగస్టు 31 నాటికి ముగియనుండడంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ధరఖాస్తు చేసుకోవాలని, ఒక్కింటికి రుసుం రూ.5 లక్షలు చెల్లించాలని, అప్లికేషన్ ప్రాసెసింగ్ రుసుం రూ.10 వేలు అదనంగా చెల్లించాలన్నారు. డ్రాలో బార్ దక్కించుకున్న వారికి గీత కులాల రిజర్వు కేటగిరీ బార్ కు ఓపెన్ క్యాటగిరి రూ. 55 లక్షల రుసుంలో 50 శాతం రాయితీ ప్రభుత్వం కల్పించిందని, ఇందుకుగాను రూ.27.50 లక్షలు ఏడాది రుసుంగా ప్రభుత్వం నిర్ణయించిందని సీఐ శ్రీనివాస్ వెల్లడించారు. నూతన పాలసీ ప్రకారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు బారు నడుపుకోవాలని,బార్ లైసెన్సు ఫీజు ఆరు వాయిదాలలో చెల్లించాలని, మిగిలిన వివరాలకు పాలకొల్లు ఎక్సైజ్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ మీడియా ద్వారా నిర్వాహకులకు తెలియజేశారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీం ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



**నమస్తే భారత్ ఆగస్టు 20 తలకొండ పల్లి :** రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసందర్భంగా ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి.అజీమ్ మాట్లాడుతూ దేశంలో సంస్కరణలకు ఆద్యులు రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా దేశాన్ని నూతన పథంలో నడిపించేలా రాజీవ్ గాంధీ చేసిన కృషితో నేడు మనం అగ్రదేశాల సరసన నిలబడ్డాం దూర దృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం కావాలని ఓటు వేసే కనీస వయసును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ప్రస్తుతం ఏఐ రంగంలో దేశం దూసుకుపోతుందంటే దానికి కారణం నాడు రాజీవ్ సాంకేతిక రంగానికి పెద్ద పీట వేయడమే. అన్ని రంగాల్లోనూ విజనరీ తో భావితరాలకు రాజీవ్ గాంధీ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్ మైనార్టీ మండల అధ్యక్షులు ఆరిఫ్. %ాజ% సెల్ మండల అధ్యక్షులు చెన్న కేశవులు. టౌన్ అధ్యక్షుడు రమేష్. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాజేందర్. తుమ్మ నరసింహ బోల్ల యాదగిరి. రేణు రెడ్డి. నూకం శేఖర్. జూలపల్లి శ్రీనివాస్. సురేష్. తదితరులు పాల్గొన్నారు

# సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే లాభం :సొసైటీ చైర్మన్ సత్తిబాబు

**పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు సూచనలు ఇచ్చిన సత్తిబాబు**

**రైతులు అధిక దిగుబడులు పొందే దిశగా సాంకేతికతను అందుపుచ్చుకోవాలి**



**నమస్తే భారత్, పెనుగొండ, ఆగస్టు- 20:**సాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం లాభదాయకం అని పెనుగొండ మండలంలోని ఇలపర్రు వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘు చైర్మన్ కేతా సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్విని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాతపాటి రామరాజు, అడ్డగళ్ళ వెంకటేశ్వరరావు, పాతపాటి సూర్యనారాయణ రాజు, రుద్రరాజు శీను రాజు, పాతపాటి భాస్కరరాజు, ఆర్టికల్చర్ అసిస్టెంట్ శ్రీదేవి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రైతులందరికీ మేలుకు కృషి చేస్తా:సొసైటీ చైర్మన్ శాస్త్రి

**పొలం పై రుణాలు, ఇన్సూరెన్స్ లు, సభ్యుల చేర్పు తదితర అంశాలపై తీర్మానం**

**ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతో రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తింపునకు కృషి**



**నమస్తే భారత్, పెనుగొండ, ఆగస్టు- 20 :**పెనుగొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా సొసైటీ సంఘ రైతులందరికీ మేలు జరిగేలా త్రిసభ్య కమిటీ కృషి చేస్తుందని చైర్మన్ నక్కా వేదవ్యాస శాస్త్రి అన్నారు. బుధవారం పెనుగొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు పొలంపై రుణాలు, ఇన్సూరెన్సు సభ్యుల పెంపకం పై పలు తీర్మానాలు ఆమోదించినట్లు త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శాస్త్రి మాట్లాడుతూ ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతో రైతులందరికీ ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలన్నీ వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేంద్ర మురళి,కానూరు వెంకట సత్యనారాయణ, సొసైటీ సెక్రటరీ సూర్యుడి శ్రీరంగసాయి పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాటు సమాచారం నమోదు చేసుకోవాలి

**- సిఐ బి రాజేష్ నాయక్.**

**నమస్తే భారత్ డోర్నకల్ :-** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా, డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీస్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేయాలని డోర్నకల్ సీఐ రాజేష్ నాయక్ తెలిపారు. https://policeportal.tspolice.gov.in/index.htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,ఏ ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్టించే రోజు,నిమజ్జనం చేసే తేదీ సమయం,ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు. అన్ని వివరాలు మండప నిర్వహకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,వాలంటీర్ల వివరాలు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాల నమోదుకి సంబంధించి ఏవైనా సందేహాలుంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని,శాంతి భద్రతలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 డయల్ 112 ను సంప్రదించాలని తెలియజేశారు.మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు సామరస్యపూర్వక వాతావరణం లో , శాంతియుతంగా ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ కి సహకరించాలని కోరారు.ఇంతకు మునుపు వినాయక మండపం ఏర్పాటు చేసినటువంటి,ఎలాంటి వివాదాస్పదం కాని ప్రదేశంలో మాత్రమే మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలని,విద్యుతు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,స్త్రీలకు చిన్నపిల్లలకు ప్రత్యేకమైన క్యూలైన్లు నిర్వహించి వారిని గౌరవించాలని,వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాల నిర్వాహకులకు సిఐ భూక్య రాజేష్ నాయక్ సూచించారు.




# తెలుగు తేజం అవార్డుకు కవి డా.బాలచందర్ ఎంపిక

**నమస్తే భారత్, పెనుగొండ ఆగస్టు -20 :**ముప్పదియారు ప్రపంచ రికార్డులు నలకొల్పి అనితర సాధ్యంగా అప్రతిహతంగా వేల కవులు కలిగి తెలుగు భాషా సేవలో వినూత్న రీతిలో సాగి పోతున్న అతి పెద్ద సాహితీ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ సిఈఓ డా.కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈ నెల 31వ తేదీన శతాధిక జాతీయ కవి సమ్మేళనంలో ప్రముఖ కవి రచయిత గాయకుడు మానవత పూర్వ అధ్యక్షులు ఆస్కా చైర్మన్ డాక్టర్ బాలచందర్ సాదే ను తెలుగు తేజం అవార్డు తో సత్కరించనున్నట్లు ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీభూషణం ద్వారా ఆహ్వానం అందినట్లు డాక్టర్ బాలచందర్ విలేఖరుల సమావేశంలో తెలియజేశారు నాలుగు దశాబ్దాలుగా సాహితీ ప్రస్థానం సహస్రాధికంగా కవితలు గేయాలు గజళ్ళు పద్యాలు నానీలు మున్నగు ప్రక్రియల్లో రచనలు చేస్తూ ఆంధ్రోపన్యాసకునిగా గాయకునిగా సాహితీవేత్తగా సామాజికవేత్తగా సేవలందిస్తూ వెయ్యికి పైగా ప్రశంసాపత్రాలు పొంది బెస్ట్ హ్యూమానిటీ అవార్డు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు జాతీయ ఉత్తమ సింగర్ గా బంగారు నంది అవార్డు తెలుగుకీర్తి పురస్కారం మానవత సాహితీ విజ్ఞాన్ పురస్కారం ప్రభుత్వ ఉగాది పురస్కారం అబ్దుల్ కలాం లైఫ్ ఎచీవ్ మెంట్ అవార్డు దుబాయ్ లో స్పందన ఇంటర్నేషనల్ అవార్డు వివిధ కవుల పేర్లతో పురస్కారాలు నాలుగు సార్లు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు అంతర్జాతీయ పురస్కారాలు కవిరత్న కవిశ్రేష్ట కళారత్న సాహిత్యభూషణ్ సాహిత్యరత్న విశిష్ట సేవారత్న ఆంధ్రకేసరి సేవారత్న ఉపన్యాసకేసరి అభ్యుదయకవి మున్నగు బిరుదులు పొంది జాషువా శ్రీ శ్రీ గురజాడ గిడుగు కందుకూరి బోయిభీమన్న మున్నగు కవులను ఆదర్శంగా తీసుకుని వారి బాటలో పయనిస్తూ ఎప్పటికప్పుడు సమాజాన్ని జాగృత పరచే రచనలు చేస్తూ ఆస్కా చైర్మన్ తానా జిల్లా కో ఆర్డినేటర్ తెలుగు వెలుగు సాహిత్య వేదిక జిల్లా కన్వీనర్ మానవత అడ్వైజరీ బోర్డు మెంబర్ గా శ్రీ శ్రీ కళావేదిక సభ్యునిగా పలు పదవులు నిర్వహిస్తూ తెలుగు భాష సంస్కృతి కళలకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ తెలుగు తేజం అవార్డుకు తనను శ్రీ శ్రీ కళావేదిక సిఈఓ డా.కత్తిమండ Stomach జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీభూషణం ప్రధాన కార్యదర్శి టి పార్ధసారధి ఎంపిక చేసినట్లు బాలచందర్ విలేఖరుల సమావేశంలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయనను యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.కె ఆర్ రాజు తదితరులు అభినందించారు



# వివిధ శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పట్నం

**నమస్తే భారత్ / కొడంగల్ :** మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పిరంగి వెంకటయ్య నూతన ప్రవేశానికి, దౌల్తాబాద్ మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన బోయని కిష్టప్ప గృహప్రవేశానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. మద్దూరు మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండీ.సలీం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ జగదీష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, బిఆర్ఎస్ మద్దూరు మండల ప్రెసిడెంట్ వంచర్ల గోపాల్, దౌల్తాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్ ముదిరాజ్ గ్రామ సర్పంచ్ బుడ్డప్ప, కోట్ల బసప్ప, కృష్ణ,హనుమంతు, అశోక్, రామ్ రెడ్డి, పాండు నాయక్, శివకుమార్, భీమ్ షప్ప, వెంకట రాములు,రమేష్,రామ్ రెడ్డి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.






# పెద్ద షాపూర్ తండాలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములపై మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి

**శంషాబాద్ తాసిల్దార్ రవీందర్ దత్తు కు వినతి పత్రం**

**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, ఆగస్ట్ 20.** పెద్ద షాపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 220లో ప్రభుత్వ భూమి లో కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ రవీందర్ దత్తుకు శంషాబాద్ మండలం పెద్ద షాపు తండా కు చెందిన గ్రామానికి చెందిన నాయకులు రాము, మోహన్ నాయక్ వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ తాండ గ్రామం లో సర్వే నంబర్ 220 లో ప్రభుత్వ భూమి కబ్జాలకు గురౌతుందని దీన్ని కాపాడాలని మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువ నాయకులు కేతావత్ రామునాయక్ మాట్లాడుతూ పెద్ద శాపూర్ తండా లో సర్వే నెంబర్ 220 లోఉన్న ప్రభుత్వ భూమి పై కన్నేసి కొందరు కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. గతం లో కూడా ఈ ఘటనల పై అనేక పర్యాయలు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా మరల అదే ధోరణి కొనసాగుతుందని, ప్రభుత్వ భూముల్లో దర్జాగా పాగా వేస్తూ అక్రమణలకు పాల్పడుతున్నారని, అధికారులు ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములు కాపాడాలని కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కబ్జాలకు పాల్పడుతున్న వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుక



**నమస్తే భారత్ :-మరిపెడ ం:**మాజీ మంత్రివర్యులు, డోర్నకల్ మాజీ శాసనసభ్యులు ధరంసోత్ రెడ్యానాయక్ పుట్టిన రోజు సందర్భంగా. వారికి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన. మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట మరిపెడ మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రత్న.మాజీ ప్రధాని.స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లోని రాజీవగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వంటి.కొమ్ము యుగంధర్ రెడ్డి జిల్లా యువ నాయకులు నూకల. అభినవ్ రెడ్డి మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి. రఘు వీర రెడ్డి పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్. మాజీ సర్పంచ్. భానోత్ రాంలాల్. సీనియర్ నాయకులు షేక్. ఆఫజల్ బోర గంగయ్య గుగులోత్. రవినాయక్. వీసారపు శ్రీపాల్ రెడ్డి చంద్రకాంత్ రెడ్డి. గుండగాని వెంకన్న.కోట వెంకటరెడ్డి.బయ్య.లింగయ్య.గంధసిరిబిక్షపతి. సయ్యద్ సర్వర్ గుండగాని వేణు షేక్ యాకుబ్ పాషా.బల్లెం రవి అనంతగిరి రవి. షేక్ అక్బర్. ఉత్తెజ్. గునిగంటి సత్యనారాయణ.గుంటి రవి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# షాద్ నగర్ లో చెస్ క్రీడాకారులకు ప్రోత్సహం.!

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 20:** చెస్ క్రీడాకారులకు ప్రోత్సహం నా వంతుగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.బుధవారం స్టేడియం లో సుమారు రూ. 2కోట్ల 75లక్షల వ్యయంతో చేపట్టనున్న కార్యక్రమాన్ని శంకుస్థాపన చేశారు.ఇందులో భాగంగా చెస్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ,జర్నలిస్ట్ జగన్ నిర్వహిస్తున్న చెస్ అకాడమీ ద్వారా విద్యార్థులకు,ఆసక్తి ఉన్న యువకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు.చెస్ అకాడమీకి నా వంతు కృషిఉంటుందన్నారు.ప్రతిభగల క్రీడాకారులను గుర్తించాలని కోరారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే కు జగన్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కేసముద్రం మండల కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షులుగా రడం వెంకన్న

**ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్**



**నమస్తే భారత్ :-కేసముద్రం :**కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం కేసముద్రం మండల సభ్యులు సంఘం యొక్క 18వ, వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించుకున్నారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా రడం వెంకన్న ( మాజీ సర్పంచ్)ని సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్ ను ,బండారు విజేందర్ ను కోశాధికారి గా, ఉపాధ్యక్షులుగా పెద్దగాని రాము,చీకటి వెంకట్రాం నరసయ్య,మాచర్ల నవీన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు కన్నె యాకయ్య గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, చిర్రా ఏకాంతం గౌడ్, బండారి దయాకర్ గౌడ్, కౌండిన్య గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల ముందు నీటి మడుగు





**నమస్తే భారత్ ,జేంద్రనగర్, ఆగస్ట్ 20.**గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు కాలువలను తలపిస్తున్నాయి, రహదారులు బురద మాడుగులా మారుతున్నాయి. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శంషాబాద్ పురపాలక పరిధి లో కురుస్తున్న వర్షాలకు మండల కార్యాలయాల్లో చేరిన వర్షపు నీరు,దీంతో కార్యాలయాలకు వచ్చే వారికి అవస్థలు తప్పడం లేదు.

# యూరియాపై ఫలించిన ఎంపీల పోరాటం

**హైదరాబాద్, ఆగస్ట్ 20:** రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది.రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై



రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు.ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# మళ్లీ పెరుగుతున్న గోదావరి

**- భద్రాద్రి వద్ద రాత్రి 11 గంటలకు 38.3 అడుగులకు చేరిన నీటిమట్టం**

**- అప్రమత్తమైన అధికారులు**



**భద్రాచలం:** భద్రాచలంవద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతోంది. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి 3.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేయడంతో మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు తగ్గుముఖం పడుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతోంది. దీంతో బుధవారం సాయంత్రానికి భద్రాచలం వద్ద గోదావరి తొలి ప్రమాద హెచ్చరిక స్థాయి అయిన 43 అడుగులకు చేరే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తుఅంతకు ముందు సోమవారం రాత్రి 11 గంటలకు 38.5 అడుగలకు చేరిన గోదావరి నీటిమట్టం అర్ధరాత్రి ఒంటి గంటకు 38.5 అడుగులకు తగ్గింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు 37.9 అడుగులకు తగ్గగా ఉదయం 6గంటలకు 37.3, 9గంటలకు 36.8, మధ్యాహ్నం 12 గంటలకు 36.4 అడుగులకు చేరింది. మధ్యాహ్నం 3 గంటలకు 36 అడుగులకు తగ్గి.. 4 గంటల నుం చి మళ్లీ క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో సాయంత్రం 6 గంటలకు 36.3 అడుగులకు,రాత్రి 11 గంటలకు 38.3 అడుగులకు పెరిగింది. బుధవారం సాయంత్రానికి తొలి ప్రమాద హెచ్చరిక స్థాయికి (43 అడుగులకు) చేరే అవకాశం ఉన్నట్టు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా గోదావరి స్నానఘట్టాలు నీటమునగడం, ప్రవాహం తొలి ప్రమాద హెచ్చరికకు చేరువవుతుండటంతో అధికారులు ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను మోహరించారు. అలాగే భక్తులను స్నానాలకు గోదావరిలోకి దిగకుండా నియంత్రిస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీఆర్ఎస్ మద్ధతు ఎవరికో తేల్చేసిన కేటీఆర్

**హైదరాబాద్:** ఉపరాష్ట్రపతి ఎన్నిక.. తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచింది. ఇండియా కూటమి అనూహ్యంగా తెలంగాణకు చెందిన వ్యక్తిని బరిలో నిలపడమే దీనికి కారణం. రంగారెడ్డి జిల్లాకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి పార్టీలక తీతంగా తెలుగు వ్యక్తికి మద్ధతు ఇవ్వాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లోని 42మంది ఎంపీలు సుదర్శన్ రెడ్డికి సపోర్ట్ ఇవ్వాలన్నారు. గతంలో ఎన్టీఆర్ చూపించిన ఐక్యతను మరోసారి చాటాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు ఢిల్లీలో ఎవరు బాస్‌లు లేరని.. తెలంగాణ ప్రజలే తమ బాస్‌లు అని చెప్పారు. ఇంతవరకు ఏ పార్టీ నేతలు తమను సంప్రదించలేదని అన్నారు.కాంగ్రెస్ థర్డ్ క్లాస్ చిల్లర పార్టీ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మద్ధతు ఇచ్చిన వారికి తాము మద్ధతు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా..? కంచె



ఐలయ్య వంటి వ్యక్తులు కాంగ్రెస్ పార్టీకి కనిపించలేదా..? అని ప్రశ్నించారు. కంచె ఐలయ్యని పెడితే బేషరత్తుగా మద్ధతు ఇచ్చేవారమని చెప్పారు. సెప్టెంబర్ 9 వరకు రాష్ట్రానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఎవరు ఇస్తే వాళ్లకే తమ మద్ధతు ఇస్తామని స్పష్టం చేశారు. రైతులు యూరియా కోసం లైన్లలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. చేతకాని కాంగ్రెస్ పాలనలో ఒక బస్తా ఎరువు కూడా దొరకడం లేదని విమర్శించారు. ఎరువుల బస్తాల కోసం రైతులు అధికారుల కాళ్ళు పట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో ఆరు నెలల ముందే యూరియా స్టాక్ తెప్పించి.. రైతులకు ఇబ్బందులు లేకుండా చూశామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌కు పరిపాలన చేతకావడం లేదని.. కనీస అవగాహన లేదన్నారు. వ్యవసాయంపై సీఎం రేవంత్ సమీక్ష కూడా చేయలేదని.. ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉంటే గ్రౌండ్‌లో పరిస్థితి ఏం తెలుస్తుందని నిలదీశారు. ప్రభుత్వం, సీఎం వైఫల్యం వల్లే మహబూబాబాద్‌లో రైతులపై లాఠీఛార్జ్ జరిగిందన్నారు. పొట్టకూటి కోసం వచ్చినవారితో తమకు ఎలాంటి పంచాయతీ లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అందరూ ఇక్కడ కలిసికట్టుగా ఉండాలన్నదే తమ భావన అని చెప్పారు.

# మద్యం షాపుల లైసెన్స్‌లపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 20:** తెలంగాణలో మద్యం షాపుల లైసెన్స్ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ రేవంత్ సర్కార్ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ క్రమంలో జనాభా ప్రాతిపదికన లిక్కర్స్ షాప్స్‌కు లైసెన్స్ ఫీజును ప్రభుత్వం ఖరారు చేసింది. ఐదు వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో వైన్స్ షాపు లైసెన్స్ ఫీజు రూ. 50 లక్షలుగా ఖరారు చేసింది. ఇక ఐదు వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటే.. రూ. 55 లక్షలు, అలాగే 50 వేల నుంచి లక్ష వరకు జనాభా ఉంటే రూ. 60 లక్షలు, లక్ష జనాభా నుంచి



ఐదు లక్షల జనాభా ఉంటే.. రూ. 65 లక్షలు, 5 లక్షల నుంచి 20 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజు రూ. 85 లక్షలు, 20 లక్షలకు పైగా ఉన్న ప్రాంతాల్లో రూ. కోటి పది లక్షల లైసెన్స్ ఫీజు కింద చెల్లించాలని అబ్కారీ శాఖ నిర్ణయించింది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది నవంబర్ 30వ తేదీతో మద్యం షాపుల లైసెన్లులు ముగియనున్నాయి. వచ్చే విడతకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అబ్కారీ శాఖ ముందుగానే కసరత్తు చేపట్టింది. అందులోభాగంగానే ఈ లైసెన్స్ ఫీజును నిర్ణయించింది.

# హైదరాబాద్‌లో కేబుళ్లు కట్ నెట్ ప్రొవైడర్స్, ఉద్యోగుల ఫైర్

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలపై ఉండే కేబుళ్లను కట్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. విద్యుత్ షాక్ వల్ల ఇటీవల పలువురు మరణించారు. బండ్లగూడలో ఇద్దరు, రామంతాపూర్‌లో ఇద్దరు కరెంట్ షాక్‌తో చనిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఈ అంశాలపై రివ్యూ నిర్వహించిన భట్టి.. తక్షణమే కేబుళ్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కేబుళ్లను కట్ చేస్తున్నారు. అధికారుల చర్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. చాలా మంది నెట్ రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగులు ఫైర్ అవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ తీరుపై నెట్ ప్రొవైడర్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.లకేబుల్ కోతల కారణంగా నగరంలోని పెద్ద సంఖ్యలో బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు ఇంటర్నెట్ కట్‌లతో ఇబ్బందులు పడుతున్నారని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ కేబుల్స్‌ను విచక్షణారహితంగా కత్తిరించడం వల్ల ప్రజలకు ఇంటర్‌నెట్ అంతరాయం ఏర్పడిందన్నారు. "ఇంటర్నెట్ కేబుళ్లలో కరెంట్ ఉండదు. కరెంట్ షాకులకు కేబుల్ వైర్లకు ఎటువంటి సంబంధం లేదు" అని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ



చర్యల వల్ల నిత్యావసర సేవ అయిన ఇంటర్నెట్ కనెక్టివిటీకి తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ అంతరాయం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే ఉద్యోగులు, ఆన్‌లైన్ విద్యార్థులు, డిజిటల్ సేవలను ఉపయోగించుకునే సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ముఖ్యంగా ఆన్‌లైన్ తరగతులు, వీడియో కాన్ఫరెన్స్‌లు, సాధారణ డిజిటల్ లావాదేవీలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. సమస్యను పరిష్కరించడానికి, సేవలను వీలైనంత త్వరగా పునరుద్ధరించడానికి ఇంటర్నెట్ సేవల సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయని తెలిపింది. తెగిపోయిన కేబుల్‌లను గుర్తించి వాటిని మరమ్మత్తు చేయడానికి సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారు. అయితే విద్యుత్ శాఖ తరచుగా కేబుళ్లను కత్తిరించడం వల్ల మరమ్మత్తులు పూర్తయిన వెంటనే మళ్ళీ అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఐఎస్‌పీల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సీవోఏఐ విజ్ఞప్తి భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు పునరావృతం కాకుండా ఉండటానికి, టీజీఎస్‌పీడీసీఎల్ కేబుల్‌లను కత్తిరించకుండా ఉండాలని %జూూ×% విజ్ఞప్తి చేసింది. దేశ ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ అభివృద్ధిలో ఇంటర్నెట్ కనెక్టివిటీ కీలక పాత్ర పోషిస్తున్నందున, ఇటువంటి చర్యలు డిజిటల్ ఇండియా లక్ష్యానికి ఆటంకం కలిగిస్తాయని వ్యాఖ్యానించింది. ఇంటర్నెట్ కనెక్టివిటీ ఒక ముఖ్యమైన సేవ అని, దీనికి అంతరాయాలు లేకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత అని కొచ్చర్ నొక్కి చెప్పారు.ఎస్పీడీసీఎల్ సీఎండీతో భేటీ..మరోవైపు తమను ఇబ్బంది పెట్టొద్దని ఎస్పీడీసీఎల్ సీఎండీని ఇంటర్నెట్ అండ్ కేబుల్ ఆపరేటర్స్ జేఏసీ సభ్యులు కలిశారు. సమస్య పరిష్కరణానికి ఒక ప్రణాళికతో రావాలని అసోసియేషన్ సభ్యులకి సీఎండీ సూచించారు. బుధవారం ఉదయం మరోసారి సీఎండీతో సమావేశం కానున్నారు. రేపు చర్చలు విఫలమైతే తమ కార్యచరణ జేఏసీ సభ్యులు ప్రకటించనున్నారు. అవసరమైతే ఇంటర్నెట్ స్వయంగా నిలిపివేసే యోచనలో ప్రొవైడర్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

# అర్హులను గాలికి వదిలి అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లా: నున్న నాగేశ్వరరావు

**మధిర, ఆగస్టు 20 :** అర్హులను గాలికి వదిలేసి అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తారా అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో కాటబత్తి వీరబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన దేవసాని వీరకృష్ణ సంతాప సభలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నిరుపేదలెవరో, భూస్వాములు ఎవరో తెలియదా అని ప్రశ్నించారు. పాతర్లపాడు, నాగులవంచ గ్రామంలో 10 ఎకరాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిరుపేదలకు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను పక్కన పెట్టి కాంగ్రెస్ నాయకులు అధికారం తమ చేతుల్లో కీలుబొమ్మలాగా చక్రం తిప్పుతున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్న వెంకటేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి సామినేని రామారావు, రాష్ట్ర నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, రౌతు అప్పారావు, ఆలస్యం రవి, తోటకూర వెంకట నరసయ్య, దొడ్డ చంద్రావు, బీఆర్ఎస్ నాయకుడు సామినేని అప్పారావు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి తాళ్లూరు యాదగిరి పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌కు అందాల పోటీ మీద ఉన్న శ్రద్ధ యూరియా మీద లేదాయె : హరీశ్‌రావు

**సిద్దిపేట :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్‌కు అందాల పోటీ మీద ఉన్న శ్రద్ధ.. యూరియా మీద లేదాయె అని హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 51సార్లు ఢిల్లీ వెళ్ళిన రేవంత్ రెడ్డికి యూరియా ఇచ్చే తెలివి లేదు, ముందుచూపు లేదు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన తెచ్చిండు. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయకుండా, ఇంతటి దుస్థితి తెచ్చిండు రేవంత్ రెడ్డి. కేసీఆర్ రైతులకు అగ్ర తాంబూలం వేస్తే.. రేవంత్ రైతులను అత:పాతాళంలో పడేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగాడు%ొ%
రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. ఊర్లలో కాంగ్రెస్ మంత్రులను, కాంగ్రెస్ నేతలను తిరగనివ్వం.. ఎక్కడికక్కడ అడ్డుకుంటాం.



వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.రాష్ట్రంలో యూరియ కొరతతో రైతులు నానా అవస్తలు పడుతున్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుంభకర్ణుడిల నిద్రిస్తుంది. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌ల పెట్టే పరిస్థితి నుండి.. కేసీఆర్ ప్రభుత్వంలో చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించాం. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయిన రైతులకు రూ. 1300 కోట్ల బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట రైతులను ఎంతకాలం ఉసూరు పోసుకుంటవ్ రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏంటి అన్ని ఎగ్గొట్టడం తప్ప అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.ఏ ఎన్నికలు పెట్టిన కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెపుతాయి. అందాల పోటీలకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే బాయ్ చోటా బాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. రేవంత్ నోరు విప్పితే కేసీఆర్‌ను తిట్టుడు తప్ప ఏం లేదు. వెంటనే రైతులకు యూరియా అందించాలి లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# మేడారం జాతరకు రూ.150 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్



**మేడారం:** ఆసియాలో అతి పెద్ద గిరిజన జాతర..మేడారం జాతర. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే అడవి బిడ్డల పండగ వచ్చే ఏడాది జరుపుకోనున్నారు. ఇప్పటికే సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవ వేడుకల తేదీలను అక్కడి పూజారుల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మేడారం మహా జాతర కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటకు శ్రీకారం చుట్టేందుకు రెడీ అవుతోంది. ఈ జాతర కోసం 150 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది గిరిజన సంక్షేమ శాఖ.వచ్చే ఏడాది జనవరిలో జరిగే మేడారం మహా జాతర నిర్వహణ, మేడారం లో శాశ్వత నిర్మాణాల పనుల కోసం ఈ నిధులను ఉపయోగించనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మేడారం మహా జాతర ను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసిందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు చెప్పారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులపై హైడ్రా ఫోకస్



**హైదరాబాద్, ఆగస్టు20:** బతుకమ్మ కుంట అభివృద్ధిపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ రంగనాథ్.(బుధవారం) పరిశీలించారు. చెరువును కాపాడేందుకు శాశ్వత సెక్యూరిటీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. బతుకమ్మ పండగ వచ్చే లోపు చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు నిర్మాణం పూర్తయిందని.. చేయాలని సూచించారు రంగనాథ్.చెరువు చుట్టూ అందమైన మొక్కలు, ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని దిశానిర్దేశం చేశారు. పెద్దలు సేదతీరే గుమ్మటాలు, హైజెనిక్ రెస్ట్ రూమ్‌ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెరువు చుట్టూ వాక్ వే, చెట్ల పెంపకం, వాకర్స్ కూర్చునే ఏర్పాట్లు చేయాలని సూచించారు. చెరువు ఇన్ లెట్ - ఔట్ లెట్ వ్యవస్థలు సరిగా పనిచేసేలా చూడాలని మార్గనిర్దేశం చేశారు. వర్షాకాలంలో వరదనీరు కాలనీలను ముంచకుండా నేరుగా చెరువులోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు నిండిన తర్వాత నీరు కిందకు సులభంగా వెళ్లేలా అవాంతరాలు లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. బతుకమ్మ కుంటను వరద నివారణ, భూగర్భ జలాల పెంపు, పర్యావరణ పరిరక్షణలో నమూనాగా తీర్చిదిద్దాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు.

# రోకో లేకుండానే భారత జట్టు 17 ఏళ్లలో ఇదే తొలిసారి 2008 నుంచి ఇప్పటి వరకు టీమ్ ఇదే





ఆసియా కప్ టోర్నీ వచ్చే నెలలో మొదలుకానున్నది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు టీ20 ఫార్మాట్‌లో జరుగనుండగా.. అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా భారత్–పాకిస్తాన్ మధ్య జరిగే హైవోల్టేజ్ మ్యాచ్ కోసం నిరీక్షిస్తున్నారు. టోర్నమెంట్ షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరగనుంది. అయితే, భారత జట్టు ఈ మ్యాచ్ ఆడుతుందో.. లేదో ఇంకా స్పష్టత రాలేదు. అదే సమయంలో, సెప్టెంబర్ 10న యుఏఈతో భారత్ తన తొలి మ్యాచ్ ఆడనుంది. 2008 తర్వాత భారత జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేరు లేకపోవడం ఇదే మొదటిసారి. 17 సంవత్సరాల తర్వాత వారిద్దరు లేకుండానే జట్టు ఈ టోర్నమెంట్ ఆడనుంది. 2008 నుంచి ఇప్పటి వరకు భారత జట్టు ఎంతగా మారిపోయిందో ఓ లుక్కేద్దాం రండి..!2008లో కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. రోహిత్‌కు ఇదే తొలి ఆసియా కప్.2008లో ఆడిన ఆసియా కప్‌లో మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్‌గా ఉన్నాడు. ఇది రోహిత్ శర్మకు తొలి ఆసియా కప్. ఆ ఎడిషన్‌లో విరాట్ జట్టులో లేడు. యువరాజ్ సింగ్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆ ఎడిషన్‌లో, టీమ్ ఇండియా ఫైనల్‌కు చేరుకుంది. అయితే, శ్రీలంక చేతిలో 100 పరుగుల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. 2010లో వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్‌కు కూడా ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ఆ ఎడిషన్‌లో జట్టులో ఉన్నారు. అయితే, జట్టుకు ఎవరినీ వైస్ కెప్టెన్‌గా నియమించలేదు.ఆసియా కప్‌కు కూడా ధోనీ కెప్టెన్‌గా 2010లో ఫైనల్‌లో శ్రీలంకను 81 పరుగుల తేడాతో ఓడించి భారత జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. 2012లో వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్‌లో ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీకి వైస్ కెప్టెన్సీ బాధ్యత అప్పగించారు. రోహిత్ శర్మ కూడా జట్టులో ఉన్నాడు. 2012లో సెమీ–ఫైనల్స్‌లో ఓడిపోవడంతో భారత జట్టు ఎలిమినేట్ అయ్యింది. ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను రెండు పరుగుల తేడాతో ఓడించి పాక్ టైటిల్ గెలిచింది.2014లో కెప్టెన్ విరాట్ కోహ్లీ. 2014లో వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్‌కు విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా వ్యవహరించాడు. వ్యక్తిగత కారణాలతో కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. రోహిత్ శర్మ కూడా ఆ జట్టులో ఉన్నాడు. 2014లో కూడా భారత జట్టు సెమీఫైనల్స్ లో ఓడిపోయింది. ఆ తర్వాత ఫైనల్లో శ్రీలంక పాకిస్తాన్ ను ఐదు వికెట్ల తేడాతో ఓడించి టైటిల్ గెలుచుకుంది. 2016లో ఆసియా కప్ ను తొలిసారి టీ20 ఫార్మాట్ లో నిర్వహించారు. కెప్టెన్‌గా ధోనీ చివరి ఆసియా కప్ ఇది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ జట్టులో ఉన్నారు. భారత జట్టు ఛాంపియన్ గా నిలిచింది. ఫైనల్ లో బంగ్లాదేశ్ ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి టైటిల్ గెలుచుకుంది. 2017 ప్రారంభంలో పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్సీ నుంచి ధోనీ వైదొలిగిన తర్వాత విరాట్ కెప్టెన్ అయ్యాడు. అయితే, 2018 ఆసియా కప్‌కు ముందు ఏదో కారణం చేత తన పేరును ఉపసంహరించుకున్నాడు. ఈ పరిస్థితుల్లో రోహిత్ కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో శిఖర్ ధావన్ వైస్ కెప్టెన్ గా నియమితుడయ్యాడు. ఆ జట్టులో ధోనీ వికెట్ కీపర్‌గా ఉన్నాడు. వన్డే ఫార్మాట్ లో ఆడిన ఆ ఎడిషన్ ను భారత్ గెలుచుకుంది. ఫైనల్‌లో రోహిత్ నేతృత్వంలోని జట్టు బంగ్లాదేశ్ ను మూడు వికెట్ల తేడాతో ఓడించి టైటిల్ గెలుచుకుంది.

# మన సైన్యమిదే ఆసియా కప్ టోర్నీకి జట్టు ఎంపిక




రెండు ప్రతిష్టాత్మక టోర్నీల కోసం భారత పురుషుల, మహిళల జట్లు సిద్ధమయ్యాయి. యూఈఏ వేదికగా ఆసియా కప్ టోర్నీకి సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీమ్‌ఇండియాను ఎంపిక చేస్తే..స్వదేశంలో జరిగే వన్డే ప్రపంచకప్‌నకు హర్మన్‌ప్రీత్‌కౌర్ కెప్టెన్సీలో అమ్మాయిల జట్టు బరిలోకి దిగనుంది. ముంబైలో మంగళవారం గంటల వ్యవధిలో సమావేశమైన సెలెక్షన్ కమిటీలు రెండు వేర్వేరు జట్లను ప్రకటించాయి. ఊహించినట్లుగానే శుభ్‌మన్‌గిల్‌కు వైస్ కెప్టెన్సీగా దక్కగా, శ్రేయాస్ అయ్యర్‌కు చుక్కెదురైంది. బుమ్రాకు బెర్తు దక్కగా, సిరాజ్ టీ20 టీమ్ టికెట్ మిస్సయ్యింది. కౌర్ కెప్టెన్సీలో భారత జట్టుకు హైదరాబాదీ అరుంధతిరెడ్డి, ఆంధ్ర స్పిన్నర్ శ్రీచరణి ఎంపిక కాగా, హార్డ్‌హిట్టర్ షెఫాలీవర్మకు మొండిచేయి ఎదురైంది. ఒకే రోజు రెండు వేర్వేరు జట్లు ప్రకటించగా, కొందరికి అదృష్టం కలిసిరాగా, మరికొందరిని దురదృష్టం వెంటాడింది.ముంబై: యూఏఈ వేదికగా జరిగే ఆసియా కప్ టోర్నీ కోసం టీమ్‌ఇండియాను ప్రకటించారు. మంగళవారం బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో భేటీ అయిన అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సీనియర్ సెలెక్షన్ కమిటీ 15 మందితో కూడిన భారత జట్టును ఎంపిక చేసింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగనుండగా, అందరూ ఊహించినట్లు గానే యంగ్ అండ్ డైనమిక్ శుభ్‌మన్‌గిల్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. మొత్తంగా గత కొన్ని రోజుల నుంచి జట్టు ఎంపికపై కొనసాగుతున్న సందిగ్ధతకు సెలెక్టర్లు ఫుల్‌స్టాప్ పెట్టారు. సెప్టెంబర్ 9 నుంచి మొదలయ్యే ఆసియాకప్‌లో భారత్ డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతున్నది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్, ఒమన్, యూఏఈతో కలిసి భారత్ గ్రూపు–'ఏ'లో బరిలోకి దిగుతున్నది. వచ్చే ఏడాది స్వదేశంలో జరుగనున్న టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టును ఎంపిక చేసినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ప్రకటించడంపై బీసీసీఐ ఆలోచన ఏంటో స్పష్టంగా కనిపిస్తున్నది. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని గిల్‌ను ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా కొనసాగించేందుకు బీసీసీఐ పావులు కదుపుతున్నది. ఐపీఎల్‌తో యువ క్రికెటర్లు అంచనాలకు మించి రాణిస్తున్న వేళ జట్టు ఎంపిక సెలెక్టర్లకు ఒక రకంగా కత్తిమీద సాములా మారింది.గిల్‌కు లక్, అయ్యర్‌కు ఝలక్!ఇటీవలి అండర్సన్–టెండూల్కర్ సిరీస్ గిల్ జాతకాన్ని మార్చేసింది. ఇంగ్లండ్ పేస్ పిచ్‌లపై అంచనాలకు మించి రాణించిన గిల్ విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సిరీస్‌కు ముందు కనీసం అర్ధసెంచరీ లేని చోట గిల్ ఏకంగా డబుల్ సెంచరీ సహా నాలుగు సెంచరీలతో టోర్నీ టాపర్‌గా నిలిచాడు. దీనికి తోడు ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–2తో డ్రా చేయడంలో కెప్టెన్‌గాను విజయవంతమయ్యాడు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకున సెలెక్టర్లు అక్షర్‌పటేల్‌ను తప్పిస్తూ తిరిగి గిల్‌కే వైస్ కెప్టెన్సీ పగ్గాలు అందించారు. గిల్ చేరికతో టాపార్డర్‌లో తీవ్ర పోటీ నెలకొన్నది.

# త్వరలో హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్




హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్(హెచ్‌పీఎల్)కు వేళయైంది. సెంటర్ కోర్ట్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌ను రూపొందించింది. అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమై..ప్రతీ శుక్రవారం అభిమానులను అలరించనుంది. ఐపీఎల్ తరహాలో ఫ్రాంచైజీల వారీగా జరుగనున్న లీగ్ కోసం ఈనెల 20న ప్లేయర్ల వేలం జరుగనుంది. గ్రామీణ ప్లేయర్లకు కూడా అవకాశం కల్పిస్తూ ఉన్నత స్థాయి వినోదాన్ని అందించాలనే లక్ష్యంతో లీగ్‌కు రూపకల్పన చేశారు. మొత్తం 12 లక్షల ప్రైజ్‌మనీతో జరుగనున్న లీగ్‌లో ఎనిమిది జట్లు పోటీపడనున్నాయి. ఒక్కో జట్టులో 10 మంది ప్లేయర్లు ఉంటారు. ప్రతీ జట్టుకు ఒక ఐకాన్ ప్లేయర్ కెప్టెన్సీ వహిస్తాడు. రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరుగనున్న టోర్నీలో మ్యాచ్‌లు ఎనిమిది వేదికల్లో జరుగుతాయి.

## సెమీస్‌లో స్వియటెక్ జోడీయూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ చాంపియన్‌షిప్




న్యూయార్క్: యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ చాంపియన్‌షిపలో స్వియటెక్, డిఫెండింగ్ చాంప్ సారా ఎరాని జంటలు సెమీస్ చేరుకొన్నాయి. క్వార్టర్స్‌లో స్వియటెక్ –కాస్పర్ రూడ్ ద్వయం 4–1, 4–2తో కేటీ మెక్‌నెల్లీ–ముసెట్టి జంటపై గెలిచింది. తొలిరౌండ్‌లో కీన్–టియాఫోపై స్వియటెక్ జోడీ గెలిచింది. క్వార్టర్స్‌లో ఎరాని–వవస్సోరి జంట 4–1, 5–4(4)తో ముచోవా–రుబ్లేవ్‌పై నెగ్గింది. మొదటి రౌండ్‌లో రిబకినా–ఫ్రిట్జ్‌పై 4–2, 4–2తో ఎరాని జంట నెగ్గింది. కాగా, వీనస్ విలియమ్స్–రిల్లీ ఒపెల్కా 2–4, 4–5(2)తో ముచోవా–రుబ్లేవ్ ద్వయం చేతిలో, ఒసాక–మోన్‌ఫిల్స్ జోడీ 3–5, 2–4తో కేటీ–ముసెట్టి జంట చేతిలో తొలి రౌండ్‌లోనే ఓడారు.

# రూ.4.20 లక్షల కోట్లు 50 అమెరికా సుంకాలతో ప్రభావితమయ్యే భారతీయ ఎగుమతులు



పార్లమెంట్‌లో ప్రకటించిన కేంద్రం.. ముదురుతున్న ట్రేడ్ వార్అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు దేశీయ ఎగుమతుల్ని గట్టిగానే ప్రభావితం చేయనున్నాయి. మంగళవారం లోక్‌సభలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జతిన్ ప్రసాద్ ఓ ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంతో టారిఫ్‌ల దెబ్బకు ఏర్పడే ప్రభావం లక్షల కోట్ల రూపాయల్లోనే ఉంటుందని స్పష్టమైంది.2024 ట్రేడ్ వాల్యూ ఆధారంగా దేశీయ వాణిజ్య ఎగుమతుల్లో దాదాపు 48.2 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4.20 లక్షల కోట్లు) విలువైనవి ఇబ్బందుల్లో పడవచ్చన్నది అంచనా. కాగా, అమెరికాతో ట్రేడ్ డీల్‌ను ఆలస్యం చేస్తున్నందుకు 25 శాతం, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను కొంటున్నందుకుగాను జరిమానాగా మరో 25 శాతం సుంకాలను భారత్‌పై ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే. అయితే ఇందులో సగం (25 శాతం) ఈ నెల 7 నుంచే అమల్లోకి రాగా, మిగతా సగం (25 శాతం) ఈ నెల 27 నుంచి వర్తించనున్నాయి. ఇదే జరిగితే 50 శాతం సుంకాలను భారత్ ఎదుర్కోవాల్సి వస్తుంది.వాణిజ్య చర్చల్లో ప్రతిష్ఠంభన అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి జరుగుతున్న చర్చల్లో ప్రతిష్ఠంభన నెలకొన్నదా? అంటే అవుననేట్టుగానే ప్రస్తుత పరిస్థితులు కనిపిస్తున్నాయి. 6వ విడుత చర్చల్లో భాగంగా ఈ నెల 25న అమెరికా ప్రతినిధులు భారత్‌లో పర్యటించాల్సి ఉన్నది. అయితే ఈ టూర్ రద్దయింది. మళ్లీ ఎప్పుడు జరుగుతుందన్నదానిపై ఇంకా ఎటువంటి స్పష్టతా లేకుండాపోయింది. దీంతో ఇరు దేశాల మధ్య ట్రేడ్ వార్ మరింత ముదురుతుందా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయిప్పుడు. ఇప్పటికే రష్యాతో క్రూడాయిల్ లావాదేవీలను భారత్ భారీగా జరుపుతోందని గుర్రుగా ఉన్న ట్రంప్.. 25 శాతం టారిఫ్‌లను వేసిన సంగతి విదితమే. ఇక అంతకుముందు విధించిన 25 శాతం సుంకాలపై భారత్ పెదవి విరుస్తున్నది. వాణిజ్య చర్చలు జరుగుతుండగానే.. ప్రతీకార సుంకాలకు దిగడం సరికాదంటున్నది. మొత్తానికి మరో వారం రోజుల్లో ఇంకో 25 శాతం టారిఫ్‌లు పడుతుండగా.. ఇప్పుడీ చర్చలు రద్దు కావడం మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. దీంతో ఇప్పట్లో భారత్‌కు టారిఫ్‌ల నుంచి ఊరట దక్కకపోవచ్చు.రోజూ 1.8 మిలియన్ బ్యారెళ్లు అమెరికా ఒత్తిళ్లను పక్కనబెట్టిన భారత్.. రష్యా నుంచి ముడి చమురును భారీగానే కొన్నది. ఈ నెల ప్రథమార్ధంలో రోజుకు 1.8 మిలియన్ బ్యారెళ్ల చొప్పున దిగుమతి చేసుకున్నది. జూలైలో 1.6 మిలియన్ బ్యారెళ్లుగానే ఉండటం గమనార్హం. దీనిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందిస్తూ.. రష్యా చమురు చౌకగా దొరుకుతున్నదని, అందుకే దేశ ప్రయోజనాల దృష్ట్యా మరింతగా కొంటున్నామని వెల్లడించాయి. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపాలంటూ అలస్కాలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ జరిపిన చర్చలు విఫలమైన నేపథ్యంలో భారత్‌పై మరిన్ని సుంకాలుంటాయన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే మోదీ సర్కారు ఎలా ప్రతిస్పందిస్తుందోనన్నది ఇప్పుడు కీలకంగా మారుతున్నది.ఫార్మాకూ కష్టాలే: ఫిచ్ఈ నెల 27 నుంచి భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాలు మరో 25 శాతం పెరగనుండటంతో.. ఔషధ రంగానికీ ఇబ్బందులు తప్పేలా లేవని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ అంచనా వేసింది. ప్రస్తుతానికైతే దేశీయ ఫార్మాకు సుంకాల నుంచి మినహాయింపు లభిస్తున్నది. కానీ అమెరికా టారిఫ్‌లు 50 శాతానికి పెరిగితే సీన్ మారవచ్చని ఫిచ్ హెచ్చరిస్తుండటం గమనార్హం. అలాగే 50 శాతం సుంకాలు అమలైతే ఆసియా దేశాల్లో అత్యధికంగా అమెరికా టారిఫ్‌లను ఎదుర్కొంటున్న దేశం భారతే అవుతుందని కూడా ఓ ప్రకటనలో ఫిచ్ గుర్తుచేస్తున్నది. ఈ క్రమంలో 2025–26 దేశ వృద్ధి 6.5 శాతానికే పరిమితం కావచ్చన్నది. అంతేగాక భారతీయ కంపెనీల ఆదాయం, లాభాలు కూడా ప్రభావితం కావచ్చని చెప్పింది.


# హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లకు ఓ గుడ్‌న్యూస్




మీరు బ్యాంక్ కస్టమర్ అయితే మీకు ఒక ముఖ్యమైన వార్త ఉంది. ఆగస్టు 22 రాత్రి 11 గంటల నుండి ఆగస్టు 23 ఉదయం 6 గంటల వరకు దాదాపు ఏడు గంటల పాటు బ్యాంక్ కొన్ని సేవలను నిలిపివేస్తుంది. రాబోయే కాలంలో సేవలు మెరుగ్గా, వేగంగా ఉండేలా వ్యవస్థ నిర్వహణ కోసం ఈ పని జరుగుతోందని బ్యాంక్ తెలిపింది. ఈ సమయంలో ముఖ్యంగా చాట్ బ్యాంకింగ్,లలో అందుబాటులో ఉన్న కొన్ని కస్టమర్ సపోర్ట్ సేవలు మూలిచిపోనున్నాయి. అందువల్ల ఈ సమయంలో మీకు ఏదైనా ముఖ్యమైన పని ఉంటే ముందుగా దాన్ని పూర్తి చేయండి. ఎందుకంటే ఈ గంటల్లో ఈ సేవలు అందుబాటులో ఉండవు.ఏ సేవలు నిలిచిపోతాయి:ఈ సమయంలో మీరు ఫోన్ బ్యాంకింగ్ ఆటోమేటిక్ వ్యవస్థను ఉపయోగించలేరు. అలాగే ఇమెయిల్ లేదా సోషల్ మీడియా ద్వారా బ్యాంకు నుండి సహాయం పొందడం కష్టం అవుతుంది. ఈ సమయంలో లో చాట్ బ్యాంకింగ్,బ్యాంకింగ్ సౌకర్యాలు కూడా పనిచేయవు. ఈ సేవలన్నీ ఆగస్టు 22 రాత్రి 11 గంటల నుండి ఆగస్టు 23 ఉదయం 6 గంటల వరకు మూసివేయబడతాయి.అయితే కొన్ని సేవలు పూర్తిగా పనిచేస్తూనే ఉంటాయి. మీరు ఫోన్ బ్యాంకింగ్ ఏజెంట్‌ను సంప్రదించవచ్చు. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ యాప్ ద్వారా మీ లావాదేవీలు చేయవచ్చు. దీనితో పాటువంటి సౌకర్యాలు కూడా ఈ సమయంలో పనిచేస్తూనే ఉంటాయి. వీటితో మీరు ఎటువంటి అంతరాయం లేకుండా పని చేయగలుగుతారు.ఈ నిర్వహణ ఎందుకు జరుగుతోంది బ్యాంక్ ఎల్లప్పుడూ తన సాంకేతిక వ్యవస్థను మెరుగ్గా, సురక్షితంగా చేయడానికి ప్రయత్నిస్తుంది. దీని కోసం వ్యవస్థ నిర్వహణ ఎప్పటికప్పుడు అవసరం.బ్యాంక్ ఈ పనిలో భాగంగా తన డిజిటల్, ఇతర వ్యవస్థలను శుభ్రపరచడం, మెరుగుపరచడం కూడా చేస్తోంది. ఇది కొత్తేమీ కాదు, బదులుగా మీరు భవిష్యత్తులో మెరుగైన, అంతరాయం లేని సేవలను పొందగలిగేలా బ్యాంక్ ఇటువంటి నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేస్తూనే ఉంటుంది.ముఖ్యమైన పనిని ముందుగానే పూర్తి చేసుకోండి:పైన పేర్కొన్న క్లోజ్ సేవలకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన బ్యాంకింగ్ సేవ మీకు ఉంటే ఆగస్టు 22 రాత్రి 11 గంటలలోపు దాన్ని పూర్తి చేయండి. తరువాత ఈ సేవలు దాదాపు 7 గంటల పాటు అందుబాటులో ఉండవు. అలాగే మీరు సమస్యలను ఎదుర్కోవచ్చు. కస్టమర్లు ముందుగానే సిద్ధం కావడానికి బ్యాంక్ ఈ సమాచారాన్ని సకాలంలో అందించింది. నిర్వహణ ముగిసిన వెంటనే బ్యాంక్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభిస్తుంది. ఇప్పుడు బ్యాంకు తన కస్టమర్లకు శుభవార్త అందించింది. అదే బోనస్ ప్రకటన. బ్యాంక్ 1:1 బోనస్ ఇష్యూ రికార్డు తేదీ దగ్గర పడుతుండటంతో షేరు ధర మరోసారి రూ.2,000 దాటింది. ఈ మెగా బ్యాంక్ చరిత్రలో తొలిసారిగా లాభాలను ఆర్జించబోతోంది. అయితే మీరు %ఎణఖీజ% బ్యాంక్‌లో షేర్లు కొనుగోలు చేసినట్లయితే మీకు లాభం చేకూరనుంది. అది 58,315.45% ఆల్–టైమ్ లాభాలను ఇచ్చి, పెట్టుబడిదారులను ధనవంతులను చేసింది. ఆగస్టు 18న మార్కెట్ సమయం ముగిసిన తర్వాత %ఎణఖీజ% బ్యాంక్ షేరు ధర %దీూజు%లో రూ.2003.65 వద్ద ముగిసింది. మార్కెట్ క్యాప్ రూ.15,37,788.89 కోట్లకు చేరుకుం ది. ఇది దాని 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,036.30కి దగ్గరగా ఉంది.రూ. 20,000 పెట్టుబడి రూ. 1.16 కోట్లుగా మారింది:ఉదాహరణకు, ఒక పెట్టుబడిదారుడు ఏప్రిల్ 5, 1996న రూ.20,000 విలువైన బ్యాంక్ షేర్లను కొనుగోలు చేసి ఉంటే 58,315.45% ఆల్–టైమ్ లాభాలతో వారి పెట్టుబడి రూ.1,16,83,090 లేదా రూ.1.16 కోట్ల కార్పస్‌కు పెరిగి ఉండేది. 1:1 బోనస్ ఇష్యూకు రికార్డ్ తేదీ, ఎక్స్–బోనస్ తేదీ ఆగస్టు 26, 2025న నిర్ణయించింది.మీరు బ్యాంక్‌లో ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున 100 షేర్లను కలిగి ఉన్నారని అనుకుందాం. బోనస్ రికార్డ్ తేదీలో మార్కెట్ ప్రతిచర్య లేదని ఊహిస్తే, 1:1 బోనస్ ఇష్యూ నిష్పత్తిలో మీరు 100 ఉచిత షేర్లను (100 ఇప్పటికే ఉన్న షేర్లు %ఇ% 1/1) అందుకుంటారు. ఇది మీ మొత్తం షేర్ల సంఖ్యను 200 షేర్లకు తీసుకువెళుతుంది. కానీ షేర్ ధర విలువ ఒక్కొక్కటి రూ. 1,000కి తగ్గించబడుతుంది. అందుకే మీ పోర్ట్‌ఫోలియోలో ఎటువంటి పెరుగుదల లేదా పతనం ఉండదు. మీ సంపద అలాగే ఉంటుంది.

# దిగొస్తున్న పుత్తడి

: బంగారం మరింత దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొస్తున్నాయి. ఢిల్లీలో తులం రూ.500 తగ్గి రూ.1,00,420గా నమోదైంది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర కూడా రూ.450 తగ్గి రూ.1,00,050 గా నమోదైంది. అమెరికా–ఉక్రెయిన్ దేశాల అధినేతల మధ్య చర్చలు జరుగుతుండటం వల్లనే పసిడి ధరలు దిగొచ్చాయని బులియన్ విశ్లేషకులు వెల్లడించారు.వెండి ధరలు బాగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ. 1,000 తగ్గి రూ.1.14 లక్షలుగా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,337.92 డాలర్లు, వెండి 38.09 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.



# 40ఏండ్ల తర్వాత

రెండు సింహాలు తలపడితే చూడ్డానికి భలే ఉంటుంది. ఆ పోరాటంలో ఏ గెలుపూ మనకు ఆనందాన్నివ్వదు. కేవలం ఆ ఫైటే కావాల్సినంత కిక్కిస్తుంది. ఇలాంటి ఓ యుద్ధానికి వెండితెర సిద్ధమవుతున్నట్టు ఓ వార్త మీడియా సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి నటించబోతున్నారు. దశాబ్దాల తర్వాత ఈ రెండు సింహాలు వెండితెర వేదికగా తలపడనున్నాయి. ఈ ఇద్దరినీ ఒకే కథలో భాగం చేసే సాహసం చేసిన దర్శకుడెవరో కాదు.. లోకేష్ కనకరాజ్. 'కూలీ'తో రజనీకాంత్‌కు భారీ విజయాన్ని కట్టబెట్టిన లోకేష్.. ఇప్పుడు తలైవాకు లోకనాయకుడ్ని జత చేసి, రికార్డుల వేటకు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.నిజానికి రజనీకాంత్ కెరీర్ మొదలైందే కమల్‌హాసన్‌తో. రజనీ తొలి సినిమా 'అపూర్వరాగంగళ్'లో హీరో కమల్‌హాసనే. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి దాదాపు ఓ డజన్ సినిమాల్లో నటించారు. తమిళనాట ప్రాణస్నేహితులుగా పేరు గడించారు. బాలీవుడ్‌లో అమితాబ్ హీరోగా



రూపొందిన 'గిరఫ్తార్'(1985) సినిమాలో వారిద్దరూ చివరిసారిగా కలిసి నటించారు. వినిపిస్తున్న వార్త నిజమైతే.. 40ఏండ్ల తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు ఈ సింహాలు తలపడనున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులందరికీ ఇది నిజంగా శుభవార్తే.

# కార్మిక సంఘాలతో ఛాంబర్ భేటీ

నిర్మాతలతో మాట్లాడి నిర్ణయం చెబుతామన్న ఛాంబర్‌తుది నిర్ణయంపై ఆశాభావంతో కార్మికసంఘాలు కార్మికుల సమ్మె కారణంగా గత పదహారు రోజులుగా సినిమా షూటింగులు నిలిచిపోయిన విషయం విదితమే. ప్రముఖ నటుడు చిరంజీవితో సోమవారం ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు భేటీ కావడం, అదేరోజున ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షుడు భరత్‌భూషణ్‌తో నిర్మాతలు సమావేశమవ్వడం.. ఈ రెండు సమావేశాలూ మంగళవారం జరుగనున్న చర్చలపై ఆసక్తిని పెంచాయి. నిజానికి మంగళవారం చిరంజీవితో ఇరు వర్గాల భేటీ మరోసారి ఉంటుందని ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ వల్లభనేని ప్రకటించారు. అయితే.. మంగళవారం చిరంజీవితో ఎలాంటి చర్చలూ జరుగలేదు. ఫిల్మ్‌ఛాంబర్‌తో ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యుల సమావేశం మాత్రం సుదీర్ఘంగా జరిగింది. కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ వీరశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో.. 24 శాఖలకు సంబంధించిన 13 యూనియన్లతో విడివిడిగా ఛాంబర్ చర్చించింది.సమావేశం అనంతరం ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ వల్లభనేని మీడియాతో మాట్లాడారు. 'నిర్మాతలు మా ముందుంచిన వర్కింగ్ కండీషన్ల గురించి సుదీర్ఘ చర్చ జరిగింది. మా అభిప్రాయాలను



క్లియర్‌గా ఫిల్మ్‌ఛాంబర్‌కి వినిపించాం. ఉదయం నిర్మాతలతో కూడా మాట్లాడి, సాయంత్రం 4 గంటలకు అందరికీ ఆమోదయోగ్యమయ్యే ఓ మంచిమాట చెబుతామని ఛాంబర్ సభ్యులు తెలియజేశారు. వేతానాల పెంపు విషయంలోనూ ఛాంబర్ సానుకూలంగానే స్పందించింది. వేతనాలు పెంచేందుకు నిర్మాతలు మినహాయించిన మూడు యూనియన్లకు కూడా వేతనాలు పెంచేందుకు ఛాంబర్ అంగీకరించింది. అయితే.. ఎంత శాతం పెంచేది రేపు తెలుస్తుంది. చిరంజీవి గారితో ఫోన్లో మాట్లాడి అన్ని విషయాలనూ వివరించాం. బుధవారం ఫిల్మ్‌ఛాంబర్ నుంచి మంచి కబురును ఆశిస్తున్నాం.' అన్నారు.

# నా కల నిజమైంది

కన్నడ సొగసరి రుక్మిణి వసంత్‌కు కెరీర్‌లో బ్రేక్ రావడానికి కాస్త సమయం పట్టింది. అయితే రెండేళ్ల క్రితం వచ్చిన కన్నడ చిత్రం 'సప్తసాగరాలు దాటి' ఆమె సినీ ప్రయాణాన్ని పూర్తిగా మలుపు తిప్పింది. ఈ చిత్రంలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. దాంతో వరుస అవకాశాలు వెల్లువెత్తాయి. ఇప్పుడీ భామ చేతిలో ఉన్నవన్నీ భారీ చిత్రాలే. 'కాంతార చాప్టర్-1'లో ఈ భామ కనకావతి అనే పాత్రను పోషిస్తున్నది. ఇటీవలే ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. తాజా ఇంటర్వ్యూలో 'కాంతార చాప్టర్-1' సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్.చిత్ర హీరో, దర్శకుడు రిషబ్‌శెట్టి సినిమా కోసం తనను సంప్రదించినప్పుడు ఆనందానికి అవధులు లేకుండా పోయానని, తన కల నిజమైందనే భావన కలిగిందని రుక్మిణి వసంత్ పేర్కొంది. "కాంతార చాప్టర్-1' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. చిత్రబృందం కోరిక మేరకు సినిమాలో నేను నటిస్తున్న విషయం కానీ, నా పాత్ర గురించి కానీ ఎక్కడా మాట్లాడలేదు. ఆ విషయాన్ని ఓ రహస్యంగా దాచి ఉంచాను. కొద్ది రోజుల క్రితమే విడుదలైన ఫస్ట్‌లుక్‌తో నా పాత్ర గురించి అందరికీ తెలిసింది' అని రుక్మిణి వసంత్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో నటిస్తున్నది. తమిళంలో 'మదరాసి', కన్నడంలో యష్ 'టాక్సిక్'లో నాయికగా నటిస్తున్నది.



# మిరాయ్ వాయిదా

ఈ మధ్య టాలీవుడ్ లో ప్రతి సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ రిలీజ్ అవుతున్నాయి. అసలు అనుకున్న టైమ్ కు వచ్చే సినిమాలు చాలా తక్కువ అని చెప్పొచ్చు. కొన్నేమో రిలీజ్ డేట్ లు లేక.. ఇంకొన్ని వేరే సినిమాలతో పోటీ పడలేక.. మరికొన్ని విఎఫ్ఎక్స్ లు అవ్వక.. ఇలా రకరకాల రీజన్స్ తో సినిమాలు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఒకప్పుడు ఒక్కసారి తమ సినిమా వాయిదా పడితే శుభ సూచకం కాదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఇదొక ట్రెండింగ్ గా మారిపోయింది.తాజాగా తేజ సజ్జా హీరోగా నటించిన మిరాయ్ వాయిదా పడిందని వార్తలు వస్తున్నాయి. హనుమాన్ లాంటి భారీ విజయం తరువాత తేజ నటిస్తున్న చిత్రం మిరాయ్. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఇక ఈ చిత్రంలో తేజ సజ్జా సరసన రితికా నాయక్ నటిస్తుండగా.. మంచు మనోజ్ విల న గా నటిస్తున్నాడు. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ సినిమా సెప్టెంబర్ 5 న రిలీజ్ కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అందుకు తగ్గట్లుగానే సినిమా ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టేశాడు తేజ.ఇప్పటికే మిరాయ్ నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు హైప్ కూడా క్రియేట్ చేసింది. ఇక ఇంకో నెలలో రిలీజ్ పెట్టుకొని ప్రమోషన్స్ మొదలుపెట్టకపోవడంతో అభిమానుల్లో కొద్దిగా అనుమానం మొదలయ్యింది. అయితే అందుతున్న సమాచారం ఈసారి కూడా మిరాయ్ వాయిదా పడిందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వాయిదాకు కారణం ఏంటి అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. అయితే సెప్టెంబర్ 5 న వస్తుంది.. లేకపోతే మాత్రం సెప్టెంబర్ 12 న రిలీజ్




చేయనున్నారని సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది.సెప్టెంబర్ 12 అంటే ఇప్పటికే దుల్కర్ సల్మాన్ కాంత, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కిష్కింధపురి రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. ఇక ఈ రెండు సినిమాలతో పోటీగా మిరాయ్ దిగుతుంది. మూడు.. మూడు డిఫరెంట్ కాన్సెప్ట్స్. కానీ, మిరాయ్ పెద్ద సినిమాగా రిలీజ్ కానుంది. ఆ రోజు సినిమా వస్తే బెల్లంకొండ వెనక్కి తగ్గుతాడేమో అనిపిస్తుందని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజముందో అనేది తెలియాలంటే మేకర్స్ అధికారికంగా ప్రకటించేవరకు ఆగాల్సిందే.

# ఆ ఒక్క కారణంతో హాలీవుడ్ సినిమాను రిజెక్ట్ చేసిన పుష్ప విలన్.

మలయాళ సినిమా ఇండస్ట్రీలో స్టార నటుడిగా కొనసాగుతున్నాడు ఫహాద్ ఫాజిల్. అయితేనేం ఈ నటుడికి పాన్ ఇండియా క్రేజ్ ఉంది. ఓవైపు హీరోగా నటిస్తూనే మరోవైపు విలన్, కమెడియన్, సహాయక నటుడి పాత్రల్లో నటిస్తూ దేశ వ్యాప్తంగా పాపులారిటీ సొంతం చేసుకున్నాడు.ఫహాద్ ఫాజిల్ క్రేజ్ ఏ స్థాయికి చేరిందో, ఆస్కార్ విన్నింగ్ ఫిల్మ్ డైరెక్టర్ తన సినిమాలో నటించమని ఫహద్‌ని కోరాడు, కానీ ఈ పుష్ప విలన్ మాత్రం నో చెప్పాడు. 'టైటానిక్' హీరో లియోనార్డో డికాప్రియోకు తొలి ఆస్కార్‌ను తెచ్చిపెట్టిన 'ది రెవెనెంట్' చిత్రానికి తెరకెక్కించిన అలెజాండ్రో గొంజాలెజ్ ఇనారిటు తెలుగు ఆడియెన్స్ కు కూడా పరిచయమే. 'బర్డ్‌మ్యాన్', 'ది రెవెనెంట్' తో పాటు హాలీవుడ్ లో అద్భుతమైన చిత్రాలకు అలెజాండ్రో గొంజాలెజ్ ఇన్నార్టో దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆయన ఒక కొత్త సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో ఫహద్ ను ఒక పాత్రలో నటించమని అలెజాండ్రో అడిగారు. కానీ ఫహద్ ఫాసిల్ మాత్రం నో చెప్పాడు.దర్శకుడు అలెజాండ్రో



గొంజాలెజ్ ఇన్నార్టో స్వయంగా ఫహద్‌ను ఈ చిత్రంలో ఒక నిర్దిష్ట పాత్ర పోషించమని కోరారు. వారు వీడియో కాల్‌లో కూడా ఆ పాత్ర గురించి చర్చించారు. కానీ అన్ని చర్చల తర్వాత, ఫహద్ నో అన్నారు. దీని గురించి ఒక ఇంటర్వ్యూలో ఫహద్ ఫాసిల్ మాట్లాడుతూ, "మేము వీడియో కాల్‌లో మాట్లాడుకున్నాము. కానీ ఆ సినిమాలో నటించడానికి నా యాస సమస్యగా మారింది. దాన్ని సరిచేయడానికి శిక్షణ కోసం నేను న్యూయార్క్, అమెరికాలో నాలుగు నెలలు గడపవలసి ఉంటుందని వారు చెప్పారు. కానీ ఆ కాలానికి నాకు ఎటువంటి పారితోషికం ఇవ్వబోమని చెప్పారు. కాబట్టి నేను ఆ సినిమాలో నటించలేదు. మరొక విషయం ఏంటంటే, కమర్షియల్ కోణం నుంచి చూస్తే, ఆ పాత్రకు నేను సరిపోను. ఈ అవకాశం కోల్పోయినందుకు నేనేమీ బాధపడలేదు"' ఇలాంటి చర్చలు చాలా సినిమాలకు జరిగాయి. ఇలా సినిమా అవకాశాలను కోల్పోయిన సందర్భాలూ ఉన్నాయి. నా జీవితంలో మ్యాజిక్ ఏదైనా జరిగిందంటే అది మలయాళంలోనే. ఇక్కడ సాధించిన విజయాలు నాకెంతో సంతృప్తిని చ్చాయి. భవిష్యత్తులో సినిమా రంగంలో ఏమైనా మార్పులు వస్తే అది మలయాళం నుంచే రావాలని కోరుకుంటున్నాను. అందు కోసం కేరళను వదిలి వెళ్లకూడదను కుంటున్నాను' అని ఫహద్ అన్నారు.

# నల్గొండ నాగులయ్య స్ఫూర్తితో

అమెరికాలో మాది సాఫ్ట్‌వేర్ కంపెనీ. క్రియేటివ్ వర్క్ చేస్తుంటాం. ఆ క్రియేటివిటీ మీద ఇష్టమే మమ్మల్ని సినిమాల వైపు నడిపించింది. క్రియేటివ్‌గా ఏదైనా కొత్తగా చేస్తున్నప్పుడు ఆ ఆనందం వేరుగా ఉంటుంది. కబడ్డీ నేపథ్యంలో ఇప్పటివరకూ కొన్ని కథలు వచ్చాయి. అయితే.. మా సినిమాలో చూపించినంత సీరియస్‌గా ఇప్పటి వరకూ ఏ సినిమాలో చూపించలేదు. కచ్చితంగా ఒక బెంచ్ మార్క్ మూవీ అవుతుంది.' అని నమ్మకం వ్యక్తం చేశారు నిర్మాత శ్రీని గుబ్బల. విజయ రామరాజు టైటిల్‌రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. ఈ నెల 29న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు నిర్మాత శ్రీని గుబ్బల.'హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు నల్గొండలో నాగులయ్య అనే అద్భుతమైన కబడ్డీ ప్లేయర్ ఉన్నాడు. అతడ్ని అర్జున్ అని కూడా పిలుస్తారు. అతని జీవితంలో జరిగిన యధార్థ సంఘటనలు 60 శాతం తీసుకొని, దానికి ఓ 40శాతం ఫిక్షన్ జోడించి ఈ కథ తయారు చేశాం. అవార్డు లొచ్చాయి. డైరెక్టర్ విక్రాంత్ పాషన్ ఉన్న మేకర్. సినిమాను అద్భుతంగా తీశాడు. అన్ని విధాలుగా సినిమా ఆకట్టుకుంటుంది.' అని తెలిపారు శ్రీని గుబ్బల.

# పొట్టి అంటూ ఏడిపించే వారు

లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా.. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది.శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా రీసెంట్ గా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ఇదిలా ఉంటేగతంలో ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ 'పొట్టి' అని ఏడిపించేవారు అని తెలిపింది.వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో 'హ్యాపీడేస్' అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫెవరెట్



అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్.ఇక ఈ చిన్నదనికి ఇప్పుడు వరుసగా అవకాశాలు అందుకుంటుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది తన ఫొటోలతో ఆకట్టుకుంటుందీ అందాల తార.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567